RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహావంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

epaper.tgdailynews.com | సంపుటి : 01 సంచిక : 208 | శుక్రవారం, ఆగస్టు 07, 2026 , | పేజీలు - 06 | వెల : 3/-

## తెలంగాణలో రేషన్ కార్డుల పంపిణీకి ముహూర్తం ఫిక్స్..

### ఆగస్ట్ 15 నుంచి 1.05 కోట్ల మందికి స్మార్ట్ కార్డులు

ఆగస్ట్ 15 నుంచి తెలంగాణలో కొత్త తెల్ల రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టనుంది. సీఎం రేవంత్ రెడ్డి సంగారెడ్డిలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా.. అదే రోజు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ జరగనుంది. సుమారు 1.05 కోట్ల మంది అర్హులైన లబ్ధిదారులకు పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం అందించనుంది. క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ కార్డుల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది కుటుంబాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంశుభవార్త చెప్పింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్ట్ 15వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా కొత్త తెల్ల రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సంగారెడ్డి జిల్లాలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనుండగా.. అదే రోజు రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒకేసారి స్మార్ట్ కార్డుల పంపిణీ చేపట్టనున్నట్లు తెలిపారు.



అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోంది. ఈ విడతలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.05 కోట్ల మంది లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందించనున్నారు. ఇప్పటివరకు ఆన్‌లైన్‌లో కార్డులు మంజూరైనా.. భౌతికంగా కార్డులు అందని కుటుంబాలకు కూడా ఈ పంపిణీ ద్వారా ఉపశమనం లభించనుందని అధికారిక వర్గాలు వెల్లడించాయిఖ్రాఖీ లిమిట్ రూ.25000కి పెంచితే.. 10,20,30 ఏళ్లు పని చేసిన ఉద్యోగికి పెన్షన్ ఎంతొస్తుంది? పూర్తి లెక్కలు ఇవే

36 ఏళ్ల క్రితమే చావు అంచుల్లోకి...ప్రదీప్ రావత్ జీవితంలో మరిచిపోలేని భయానక అనుభవంఆసియాలో బెస్ట్ టెస్ట్ కెప్టెన్ కోహ్లీ.. దరిదాపుల్లో కూడా ఎవరూ లేరుగా..!నుంచి మరో కొత్త స్కీమ్.. రేపటి నుంచే షురూ.. కనీస పెట్టుబడి సహా పూర్తి వివరాలు ఇవేఈసారి పంపిణీ చేసే రేషన్ కార్డులను ఆధునిక టెక్నాలజీతో రూపొందించారు. పీవీసీ మెటీరియల్‌తో తయారు చేసిన లామినేటెడ్ స్మార్ట్ కార్డులపై క్యూఆర్ కోడ్‌తో పాటు భద్రతా ఫీచర్లను ఏర్పాటు చేశారు. వాటర్‌ప్రూఫ్‌గా, క్రెడిట్ కార్డు పరిమాణంలో ఉండే ఈ స్మార్ట్ కార్డులు ఎక్కువ కాలం ఉపయోగపడేలా తయారు చేశారు.ఈ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా యంత్రాంగానికి ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. రేషన్ లబ్ధిదారుల తుది జాబితాల పరిశీలన, ఈ-కేవైసీ పూర్తి చేయడం, కార్డుల ముద్రణ, రవాణా, పంపిణీ కేంద్రాల ఏర్పాటు వంటి అన్ని ఏర్పాట్లను సమగ్రంగా సూచనలు చేశారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఆ పాఠశాలకు

## నూతన సొబగులు



**ఖమ్మం జిల్లా, ఆగస్టు 6 :** ఖమ్మం జిల్లాలోని గోపాలపురం పాఠశాలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అండగా నిలబడ్డారు. ఆ పాఠశాల గదుల నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు కలెక్టర్‌కు తక్షణ చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఖమ్మం కలెక్టర్ దివాకర్ పాఠశాలను సందర్శించారు.ఉపాధ్యాయిని ఇందిరతో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ మాట్లాడారు. శిథిల భవనాల స్థానంలో కొత్త తరగతి గదులు నిర్మించాలని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయినిని అధికారులు అభినందించారు. సీఎం ఆదేశాలతో వెంటనే నిధుల విడుదల చేశారు. ఈ నిధులతో గోపాలపురం ప్రభుత్వ ప్రాథమిక కొనసాగనుంది.

ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి తెలంగాణ సీఎంగా ఉన్నారు..

## రేవంత్‌పై హరీశ్ ఫైర్



**సిద్దిపేట, ఆగస్టు 6:** సిద్దిపేట ప్రాంతంతో ప్రొఫెసర్ జయశంకర్‌కు ఎంతో అనుబంధం ఉండేదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం హరీశ్ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ పోరాటం, జయశంకర్ సారు ఆరాటం వల్లే అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఏ రోజూ కూడా జై తెలంగాణ అనలేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి ఈరోజు తెలంగాణ సీఎంగా ఉన్నారని విమర్శించారు. గోదావరిలో 380 ఎవీజల నీళ్లు కేసీఆర్ నాయకత్వంలో హక్కుగా సాధించామని గుర్తుచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3 సంవత్సరాల్లో ఒక్క ప్రాజెక్ట్‌కు కూడా అనుమతి తీసుకోలేదని మాజీ మంత్రి విమర్శించారు. చరిత్రలోనే అనుమతి ఇచ్చిన ప్రాజెక్టులను రద్దు చేయాలని, రివ్యూ చేయాలని మొదటిసారి వచ్చిందని అన్నారు. గతంలో 18 వరకు సమావేశాలు జరిగాయని.. అజెండాలో తెలంగాణ ప్రాజెక్టులను పునఃసమీక్షించాలని, ప్రాజెక్టులను రద్దు చేయాలని ఎప్పుడూ రాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి అజెండా మార్పించాలని డిమాండ్ చేశారు.

## రైతులకు బిగ్ రిలీఫ్..

### 45 రోజుల్లోనే దరఖాస్తులకు పరిష్కారం..

**హైదరాబాద్, ఆగస్టు 6:** 22ఏ నిషేధిత భూముల పేరిట అర్హులైన వారికి ఎలాంటి అన్యాయం జరగదని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క సెంటు భూమిని కూడా కొత్తగా 22ఏ జాబితాలో చేర్చలేదని తెలిపారు. పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించి, హైకోర్టు నిర్దేశించిన 45 రోజుల గడువులోగా పరి ష్కరించాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ భూముల రక్షణతో పాటు అర్హుల హక్కుల పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.తెలంగాణలోని 22ఏ నిషేధిత భూముల వ్యవహారంలో అర్హులైన ఒక్కరికీ కూడా అన్యాయం జరగదని



తెలంగాణ రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడంతో పాటు చట్టబద్ధమైన హక్కులు కలిగిన భూయజమానులకు న్యాయం చేయటమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా ఒక్క సెంటు భూమిని కూడా 22ఏ నిషేధిత జాబితాలో చేర్చలేదని స్పష్టంచేస్తూ.. వివా దాలు లేని ప్రైవేటు భూములను నిషేధిత జాబితాలో చేర్చు తున్నారనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని కొట్టిపారే శారు.త్రిషపై ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలు.. స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన అన్నామలై"అంత్యక్రియల వీడియో తీసి పంపండి చాలు": కన్న తండ్రి చనిపోతే కూతుళ్ల నిర్లక్ష్యం.. కన్నీళ్లు తెప్పిస్తున్న ఘటనరోడ్డుపై బంగారం బిస్కెట్.. ఫిఫ్టీ ఫిఫ్టీ అంటూ జారీ చేశారు.

## నన్ను ఎవరూ ఆపలేరు

### : రాహుల్ గాంధీ



**ఉత్తరప్రదేశ్:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో విద్యార్థులతో రాహుల్ గాంధీ నిర్వహించాల్సిన సమావేశానికి అనుమతి రద్దు కావడం వివాదంగా మారింది. ఆగస్టు 8న జరగాల్సిన 'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమానికి రెండు రోజుల ముందే వేదిక అనుమతిని రద్దు చేశారు. ఈ కార్యక్రమం జరగాల్సిన కేపీ గ్రౌండ్ యజమాని అయిన కాయస్థ పాఠశాల ట్రస్ట్.. అలహాబాద్ హైకోర్టు ఆదేశాలను కారణంగా చూపిస్తూ అనుమతిని వెనక్కి తీసుకుంది.నన్ను ఎవరూ ఆపలేరు: రాహుల్'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమానికి అనుమతి రద్దు చేయడంపై రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. తనను అడ్డుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అయితే, తనను ఎవరూ ఆపలేరని, విద్యార్థుల సమస్యలపై తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అలహాబాద్ విశ్వవిద్యాలయంలో ఫీజుల పెంపు, సీట్ల తగ్గింపుకు వ్యతిరేకంగా విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం పోరాడుతున్నారని రాహుల్ తెలిపారు.

## అణగారిన వర్గాల కోసం

## చివరి వరకూ పోరాటం చేస్తా

### : కవిత

**హైదరాబాద్, ఆగస్టు 6:** సామాజిక న్యాయ తెలంగాణను తీర్చాదిద్దాడానికి ముందున్నామని టీఆర్ఎస్(తెలంగాణ రక్షణ సేన) అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఈరోజు(గురువారం) సరూర్‌నగర్‌లో నిర్వహించిన సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభలో మాట్లాడుతూ.. ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటి వరకు సామాజిక న్యాయం కోసం పాటుపడలేదని విమర్శించారు. ఈ సభ తెలంగాణలో కొత్త చరిత్రకు నాంది పలుకుతుందని, అనేక మ ంది జీవితాల్లో మార్పు తీసుకురానుందని వెల్లడించారు



.సామాజిక న్యాయం అనగానే అందరూ భయపడుతున్నారని.. అయితే ఇది ధర్మపోరాటమని కవిత అన్నారు. రాష్ట్రంలో బీసీలు దారుణమైన పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంచిందని ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరస్పరం ప్రేమ లేఖలు రాసుకుంటారని.. బీసీ బిల్లుకు ఆమోదం తీసుకురావడంలో ఈ దోస్తీ ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. వచ్చే బడ్జెట్ సమావేశాలలోపు బీసీ బిల్లుకు ఆమోదం రాకపోతే సంక్రాంతి తర్వాత ఢిల్లీకి వెళ్లి ఉద్యమం చేపడతామని కవిత హెచ్చరించారు.

## అమరావతిలో 47 అంతస్తుల ట్విన్

## టవర్స్‌కు ఏపీ కేబినెట్ ఆమోదం


**అమరావతి, ఆగస్టు 6:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. ఏదుల ముస్తూరులో 19.55 ఎకరాలు బదిలీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. తిమ్మసముద్రంలో 13.45 ఎకరాలు జఖణాకు బదిలీ చేసేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. కొత్త జిల్లాలకు అనుగుణంగా పునర్వ్యవస్థీకరణకు మంత్రివర్గం అంగీకారం తెలిపిందని, ఖణాల సంఖ్య 21 నుంచి 23కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. కండలేరు నుంచి పరిశ్రమల క్లస్టర్‌కు నీటి సరఫరాకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింద న్నారు. విజయవాడ ఆటోనగర్ కాలనీవాసులకు ఖణా హక్కులను క్రమబద్ధీకరిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. 400 హౌసింగ్ యూనిట్ల భూ సమస్యకు కేబినెట్‌లో పరిష్కారం చూపామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ భూ వివాదాల



పరిష్కారానికి సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. అమరావతి 'ఐ' ప్రాజెక్టుకు సవరించిన టెండర్లకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ఎత్తైన అమరావతి ఐ నిర్మాణానికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపిందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు 'ఆమ్నిబస్ చట్టం-2026' చట్టాన్ని తీసుకొచ్చామని, పెట్టుబడులకు అడ్డంకుల తొలగింపే ఆమ్నిబస్ చట్టం లక్ష్యమని పార్థసారథి స్పష్టం చేశారు. కుప్పం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ భూసేకరణకు ప్రత్యేక పరిహారం అందజేయనున్నట్లు తెలిపారు.డి-ఫామ్ లేని సాగుదారులకు ఎకరాకు రూ.12.44 లక్షల పరిహారం అందించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపిందన్నారు. అమరావతిలో 47 అంతస్తుల ట్విన్ టవర్స్ నిర్మాణానికి ఆమోదం లభించిందని, ట్విన్ టవర్స్‌లో కార్పొరేట్, క్వాంటమ్ సంస్థలకు అవకాశం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. హైకోర్టు భవనం రీ-డిజైన్ ప్రతిపాదనకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ఏపీ ౹ూూ పాలసీ-2026కు మంత్రిమండలి నుంచి ఆమోదం ముద్ర పడినట్లు చెప్పారు. ౹ూూ ప్రాజెక్టులకు రూ.1,500 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం సమావేశంలో నిర్ణయించినట్లు వెల్లడ ంచారు.

## డొనాల్డ్ ట్రంప్‌కు తృటిలో

## తప్పిన ప్రమాదం!



**అమెరికా :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. మంగళవారం వాషిం గ్టన్‌లో డొనాల్డ్ ట్రంప్ ప్రయాణిస్తున్న సైనిక హెలికాప్టర్ ఓ ప్రయాణీకుల విమానానికి చాలా సమీపంగా వెళ్లింది. ఆ సమయంలో హెలి కాప్టర్‌లో డొనాల్డ్ ట్రంప్ ఉండటం.. మరోవైపు ప్రయాణీకుల విమానం కావడంతో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. రోనాల్డ్ రీగన్ వాషింగ్టన్ నేషనల్ ఎయిర్పోర్టు సమీపంలో జరిగిన ఈ ఘటన.. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌పై ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ పరిస్థితి ఎందుకు తలెత్తింది.. తప్పెవరిది అని నిర్ధారించడానికి అమెరికా ఏజెన్సీలు ఇప్పుడు ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నాయి.ఈ ఘటన మంగళవారం మధ్యాహ్నం సుమారు 2:30 గంటలకు జరిగింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెలికాప్టర్ వైట్ హౌస్ సమీపంలోని ఎలిప్స్ నుంచి జాయింట్ బేస్ ఆంద్రూస్‌కు బయలుదేరింది. సుమారు ఒక నిమిషం తరువాత, ఎన్వాయ్ ఎయిర్‌కు చెందిన జు-170 అనే ప్రయాణీకుల విమానం రీగన్ నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుంచి బయలుదేరింది. ఆ ప్రయాణీకుల విమానం ఎయిర్పోర్టు దాటిన కొద్దిసేపటికే ట్రంప్ హెలికాప్టర్ కూడా విమానాశ్రయం వైపుగా వెళ్ళింది. ఆ రెండు ఒకదానికొకటి సురక్షితమైన దూరంలోకి వచ్చాయి. అయితే డొనాల్డ్ ట్రంప్‌కు గానీ, ప్రయాణీకుల జరగలేదు.

తెలంగాణ
డైలి న్యూస్ ప్రజల గుండె చప్పుడు
తెలుగు దినపత్రిక



# ముజాహిద్ పూర్ ఆదర్శ పాఠశాలలో ఏం జరుగుతుంది

- రాజకీయ నాయకులకు పెద్దపీట.. చైర్మన్ కు అవమానం
- పాఠశాలల్లో పొలిటికల్ కాంట్రాక్టర్ల ఇష్ట రాజ్యం..
- కేవలం మేము సంతకాలకే పరిమితం పాఠశాల చైర్మన్..



**కుల్కచర్ల, ఆగస్టు 07 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** కొన్ని ప్రభుత్వ పాఠశాలలు రాజకీయ నాయకుల అడ్డాలుగా మారిపోతున్నాయని, పాఠశాలల అభివృద్ధి కోసం చట్టబద్ధంగా ఏర్పాటైన కమిటీలను కేవలం బొమ్మల్లా వాడుకుంటూ కొందరు అధికారులు, అధికార పక్ష నాయకులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ముజాహిద్‌పూర్ ఆదర్శ పాఠశాల చైర్మన్, సందని సత్యమ్మ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. పాఠశాల పరిపాలన, నిధుల వినియోగం, అభివృద్ధి పనుల్లో జరుగుతున్న అక్రమాలు మహిళా ప్రతినిధుల పట్ల చూపుతున్న వివక్షను ఎండగట్టారు. ప్రభుత్వం నన్ను పాఠశాల చైర్మన్ గా నియమించింది. కానీ పాఠశాల ఉపాధ్యాయుల బృందంతో పాటు ఇక్కడి రాజకీయ నాయకులు మాత్రం కేవలం సంతకాలు పెట్టడానికి మాత్రం వాడుకుంటూ.. తోలుబొమ్మలా.. చూస్తున్నారు. తల్లిదండ్రుల తరఫున పాఠశాల పరిపాలనను పర్యవేక్షించడం, ప్రభుత్వ నిధులు సక్రమంగా వినియోగమవుతున్నాయా లేదా చూడటం మా బాధ్యత. కానీ గత రెండు సంవత్సరాలుగా నన్ను కావాలనే అవమానిస్తూ, ప్రభుత్వం కల్పించిన హక్కులను కాలరాస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాలను కొందరు రాజకీయ నాయకులకు రాజకీయ వేదికగా మార్చేశారు. అని సత్యమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.

**చదువు రాకపోవడమే శాపమా..**

తనకు చదవడం, రాయడం రాకపోవడాన్ని ఆసరాగా చేసుకుని అధికారులు, రాజకీయ నాయకులు కలిసి పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. పాఠశాల అభివృద్ధి నిధులు, పనుల కేటాయింపు, సమావేశాలు, తీర్మానాలు ఏ విషయమూ తన దృష్టికి తీసుకురాకుండా రహస్యంగా నడిపిస్తున్నారని తెలిపారు. పనులు పూర్తయిన తర్వాత నిధులు విడుదల చేసుకోవడానికి, బిల్లులు డ్రా చేయడానికి మాత్రమే తన సంతకాలు వాడుకుంటున్నారని, నిర్ణయాధికారంలో తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని మండిపడ్డారు. చివరికి పారిశుధ్య కార్మికుల జీతాల చెల్లింపుల కోసం సంతకాలు కావాల్సి వచ్చినప్పుడు మాత్రమే తనను గుర్తుచేసుకుంటున్నారని ధ్వజమెత్తారు.

**అధికారిక కార్యక్రమాల్లో కనీస సమాచారం కరవు**

గతంలో పాఠశాలలో నిర్వహించిన అధికారిక కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ అయినా తనకు కనీస సమాచారం కూడా ఇవ్వకుండా నిర్వహించడం అత్యంత అవమానకరమని సత్యమ్మ పేర్కొన్నారు. చట్టబద్ధమైన పదవిలో ఉన్న ప్రజాప్రతినిధిని పక్కనపెట్టి, ఎలాంటి హోదా లేని అధికార పార్టీ నాయకులకు వేదికపై అగ్రతాంబూలం ఇవ్వడం వెనుక ఉన్న ఉద్దేశ్యం ఏమిటో విద్యాశాఖ అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**రాజకీయ నాయకులే కాంట్రాక్టర్లా**

పాఠశాలల్లో జరిగే అభివృద్ధి పనులను అధికార పార్టీ నాయకులే కాంట్రాక్టర్లుగా మారి నిర్వహిస్తున్నారని సత్యమ్మ సంచలన ఆరోపణలు చేశారు. ఏ పనులు ఎవరికి ఇవ్వాలి, ఏ నిధులు ఎలా ఖర్చు చేయాలనేది రాజకీయ నాయకుల సూచనల మేరకే పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్ణయిస్తున్నారని, ఇది తీవ్రమైన నిబంధనల ఉల్లంఘన అని ఆరోపించారు. ప్రభుత్వ నిధులతో జరిగే పనుల్లో పారదర్శకత పూర్తిగా లోపించిందని, రాజకీయ జోక్యంతో ప్రభుత్వ సొమ్మును పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. ?ఈ అన్యాయాలపై మండల విద్యాధికారి, సహాయ ఇంజనీరు, జిల్లా విద్యాశాఖ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందని సత్యమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదు చేసిన ప్రతిసారీ ఇకపై ఇలా జరగదు పాఠశాల ప్రిన్సిపాల్ తో మాట్లాడుతామంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదని అన్నారు. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోకుండా మాట్లాడతామని సరిపుచ్చడం వెనుక అధికారుల పాత్ర కూడా అనుమానాస్పదంగా ఉందన్నారు.

**మహిళా సంఘాల అవకాశాలకూ గండి**

గత రెండు సంవత్సరాలుగా పాఠశాల వ్యవహారాల్లోనే కాకుండా గ్రామీణ మహిళా సంఘాల హక్కులను సైతం కాలరాస్తున్నారని సత్యమ్మ ఆరోపించారు. మహిళా సంఘాలకు కేటాయించాల్సిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికార పార్టీ నాయకులు తమ పైరవీలతో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు (పి.ఎ.సి.ఎస్) మళ్లిస్తున్నారని తెలిపారు. అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు తెచ్చి మహిళా సాధికారతకు గండి కొడుతున్నారని, ఒకవైపు మహిళా సాధికారత అని ప్రకటనలు చేస్తూనే, మరొకవైపు మహిళా ప్రతినిధులను తీవ్రంగా అవమానిస్తున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు.

**బెదిరింపులకు భయపడేది లేదు..**

ప్రశ్నించే వారిని బెదిరించడం, మండల విద్యాధికారి, సహాయ ఇంజనీరు, జిల్లా విద్యాశాఖ అధికారులు వచ్చి మహిళా ప్రతినిధులపై సంతకాలు చేయాలని ఒత్తిడి తీసుకురావడం తీవ్రమైన ప్రజాస్వామ్య ఉల్లంఘన. రాజకీయ ప్రభావంతో మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే చూస్తూ ఊరుకోం. రాజ్యాంగం కల్పించిన ప్రశ్నించే హక్కును అణచివేయడం ఎవరి తరమూ కాదు అని ఆమె హెచ్చరించారు.

**ఉన్నతాధికారులకు వినతి..**

ఈ దారుణ పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ, తెలంగాణ నమూనా పాఠశాలల సమితి, జిల్లా పాలనాధికారి (కలెక్టర్), జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు తక్షణమే జోక్యం చేసుకోవాలని సత్యమ్మ డిమాండ్ చేశారు. పాఠశాలలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి పనులు, నిధుల వినియోగం, పనుల కేటాయింపులపై స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించి, బాధ్యులైన అధికారులపై, కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**రాజీనామాకైనా సిద్ధం..**

మాకు ఈ బాధ్యతలు అవసరం లేదని ప్రభుత్వం భావిస్తే స్పష్టంగా చెప్పాలి. రాజీనామా చేయమంటే క్షణాల్లో చేయడానికి సిద్ధంగా ఉన్నాం. కానీ పదవిలో ఉంచి ప్రతి అడుగులో అవమానించడం, మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం సహించేది లేదు. ఇప్పటికైనా పాఠశాలల్లో రాజకీయ నాయకుల అనవసర జోక్యాన్ని అరికట్టకపోతే రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, రాష్ట్ర మహిళా కమిషన్లతో పాటు న్యాయస్థానాలను ఆశ్రయించి చట్టబద్ధంగా, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడతాం" అని సత్యమ్మ స్పష్టం చేశారు.

# ప్రతి ఒక్కరూ ప్రొఫెసర్ జయశంకర్ అడుగుజాడల్లో నడవాలి



- మిట్ట కోడూరు ప్రధానోపాధ్యాయులు బుద్ధదేవ్

**పరిగి, ఆగస్టు 07 (తెలంగాణ డైలీ న్యూస్):** ఆగస్టు 6, 1934న వరంగల్ జిల్లా అక్కంపేటలో జన్మించిన జయశంకర్ సార్, 1969 తొలిదశ ఉద్యమం నుండి మలిదశ ఉద్యమం వరకు తెలంగాణ సాధనలో కీలక భూమిక పోషించిన ఉద్యమ నేత ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడిన ఉపాధ్యాయ బృందం గురువారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగావికారాబాద్ జిల్లా పరిగి మండలం మిట్ట కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు బుద్ధదేవ్, జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, ఆయన చూపిన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారుఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, వరంగల్ జిల్లా అక్కంపేటలో ఆగస్టు 6, 1934న జన్మించిన జయశంకర్ సార్ తెలంగాణ సాధనలో తొలి, మలిదశ ఉద్యమాల్లో అత్యంత కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. 1969 నాటి నుంచే తెలంగాణ ఉద్యమాన్ని ముందుండి నడిపిస్తూ, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా ఆంధ్ర పాలకుల చేతిలో ఏ విధంగా నష్టపోతుందో ప్రజలకు వివరించారని తెలిపారు. ప్రత్యేకంగా 'నీళ్లు, నిధులు, నియామకాలు' విషయంలో జరుగుతున్న దోపిడీపై యువత, విద్యార్థుల్లో విశేష చైతన్యం పెంపొందించారని కొనియాడారు.హిందూ యూనివర్సిటీ, అలీగర్ ముస్లిం యూనివర్సిటీలలో విద్యనభ్యసించి, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి బి.ఎడ్ మరియు పిహెచ్‌డి పట్టాలు పొందిన జయశంకర్ సార్, గొప్ప విద్యావేత్తగా, ఎకనామిక్స్ ప్రొఫెసర్‌గా, కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా సేవలందించారని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, చరిత్ర మరియు సాధించాల్సిన హక్కులపై అనేక పుస్తకాలు, వ్యాసాలు రచించిన ఆయన, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించే వరకు నిద్రపోనని అహర్నిశలు శ్రమించి, పలు రాజకీయ పార్టీలకు దిశానిర్దేశం చేశారని తెలిపారు. ?ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శరత్ బాబు, చంద్రశేఖర్, మధుసూదన్, లక్మాపూర్ శ్రీనివాస్, షేక్ సాదిక్, కవిత, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సిద్ధాంతకర్తకు ఘన నివాళి



- పరిగి మున్సిపల్ లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

**పరిగి, ఆగస్టు 07 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త, రాష్ట్ర ఆవిర్భావానికి పునాదులు వేసిన మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్ అని పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ తెలిపారు. అన్ని రంగాల్లో తెలంగాణను అభివృద్ధి చేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని ఆమె పేర్కొన్నారు.స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమంలో చైర్‌పర్సన్, కమిషనర్ కే. మల్లేష్, కౌన్సిలర్లు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ మాట్లాడుతూ... ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ సార్ పాత్ర మరువలేనిదని కొనియాడారు. తన వ్యక్తిగత, కుటుంబ జీవితాన్ని త్యాగం చేసి అహర్నిశలు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన తీరు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.
మున్సిపల్ కమిషనర్ కే. మల్లేష్ మాట్లాడుతూ... జయశంకర్ సార్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవడమే కాకుండా, పట్టణాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారుఅనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ..
తెలంగాణ సిద్ధాంతకర్తగా జయశంకర్ సార్ అందించిన సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయ సాధనకు అందరూ పునరంకితం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు పార్థసారథి పంతులు, మున్సిపల్ ఉపాధ్యక్షులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొందుర్గులో ప్రజా ఆరోగ్యం పై నిర్లక్ష్యం వీడాలి

- పీహెచ్‌సీని 24/7 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి..
- జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష..




**కొందుర్గు, ఆగస్టు 07 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** అత్యవసర వేళ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని 30 కిలోమీటర్లు పరుగులు తీయాల్సిందేనా ఏళ్లు గడుస్తున్నా, జనాభా పెరుగుతున్నా కొందుర్గు ప్రజల వైద్య అవసరాలను ప్రభుత్వం పట్టించుకోదా అంటూ జిల్లా సాధన సమితి ప్రభుత్వాన్ని నిలదీసింది. ఉమ్మడి కొందుర్గు మండల ప్రజల సుదీర్ఘ కల అయిన పీహెచ్‌సీ అప్‌గ్రేడేషన్ కోసం జిల్లా సాధన సమితి షాద్‌నగర్ అధ్యక్షులు ఎమ్మే సంతోష్ పిలుపు మేరకు, మండల ఇన్‌చార్జి దర్గా వెంకటయ్య ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన నిరాహార దీక్ష తీవ్ర ఉద్రిక్తత, ఆందోళనల నడుమ సాగింది.ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ.. 30 ఏళ్లుగా జనాభా వేగంగా పెరిగింది, కానీ ఇక్కడి ఆసుపత్రి పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుంది. రాత్రి వేళల్లో చిన్న అత్యవసర పరిస్థితి వచ్చినా వైద్యులు ఉండరు, ల్యాబ్ పరీక్షలు ఉండవు. కొందుర్గు పీహెచ్‌సీని వెంటనే 24/7 మల్టీ స్పెషాలిటీ ప్రభుత్వ ఆసుపత్రిగా మార్చాలి. లేకపోతే ఈ చిన్నపాటి దీక్షలు రేపు ప్రభుత్వ పునాదులను కదిలించే ఉధృత ఉద్యమంగా మారతాయి" అని హెచ్చరించారు.

**రోడ్డు ప్రమాద బాధితులకు దిక్కులేదా.. దర్గా వెంకటయ్య**

సంఘం ప్రధాన కార్యదర్శి దర్గా వెంకటయ్య మాట్లాడుతూ.. కొందుర్గు ప్రాంతంలో పెరిగిన పారిశ్రామికీకరణ, వాహనాల రద్దీ వల్ల ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. గాలిగూడ, లాల్పహాడ్ లాంటి సరిహద్దు గ్రామాల నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న షాద్‌నగర్‌కు వెళ్లేసరికే బాధితుల ప్రాణాలు గాల్లో కలసిపోతున్నాయి. సమయానికి గోల్డెన్ అవర్‌లో చికిత్స అందక ఎందరో అమాయకులు చనిపోతున్నారు. ఈ ప్రాణ నష్టాలకు ప్రభుత్వానిదే బాధ్యత" అని మండిపడ్డారు.

**అంబులెన్స్ లేని దౌర్భాగ్యం.. రాధాకృష్ణ**

మండల నాయకుడు మీది కేరి రాధాకృష్ణ మాట్లాడుతూ.. "కనీసం ఆక్సిజన్ సదుపాయం ఉన్న అంబులెన్స్ కూడా అందుబాటులో లేకపోవడం. ఈ ప్రాంత ప్రజల దౌర్భాగ్యం. ప్రథమ చికిత్సతో పాటు స్పెషలిస్ట్ డాక్టర్లు అందు బాటులో ఉంటే ఎన్నో ప్రాణాలను కాపాడు కోవచ్చుఅనితెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కాశ యాదయ్య, శేగ విద్యా సాగర్, ఈసరి మల్లేష్, చెరుకుపల్లి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల ఆదేశాలను లెక్కచేయని శ్రీ చైతన్య యాజమాన్యం

- అనుమతులు లేని 9, 10 తరగతులను వెంటనే సీజ్ చేయాలి..
- పదే పదే అధికారుల ఆదేశాలు ఉల్లంఘిస్తున్న..
- శ్రీ చైతన్య యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి.
- పరిగి ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్






**పరిగి, ఆగస్టు 07 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** ప్రభుత్వ నిబంధనలను విద్యాశాఖ అధికారుల ఆదేశాలను బొత్తిగా లెక్కచేయకుండా పరిగి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం బరితెగించి వ్యవహరిస్తోంది. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే తొమ్మిది, పదో తరగతులను అక్రమంగా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలపై అధికారులు తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న తరగతులను సీజ్ చేసి బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. గతంలో ఈ పాఠశాలను అధికారులు అనేకసార్లు మూసివేసినప్పటికీ వారి ఆదేశాలను బేఖాతరు చేస్తూ యాజమాన్యం మళ్లీ యథావిధిగా తొమ్మిది పదో తరగతుల బోధన కొనసాగించడంపై విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.
ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పరిగి మండల కార్యదర్శి ఎం.డి. కలీం మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభవిష్యత్తుతో ఆడుకునే విధంగా ఏ విద్యాసంస్థ వ్యవహరించినా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. శ్రీ చైతన్య పాఠశాలలో తొమ్మిదో పదో తరగతులు నిర్వహించడానికి అవసరమైన ప్రభుత్వ అనుమతులు విద్యా మండలి గుర్తింపులు ఉన్నాయా లేదా అనే అంశాన్ని విద్యాశాఖ అధికారులు వెంటనే పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలకు తప్పనిసరిగా ఉండాల్సిన భవన భద్రతా ధృవీకరణ పత్రం మరియు అగ్నిమాపక శాఖ అనుమతి పత్రం పారిశుధ్యం తాగునీటి సౌకర్యాల ధృవీకరణ ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం ప్రకారం అవసరమైన మౌలిక వసతులను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని చెప్పారు.
అనుమతులు లేకుండా తరగతులు నిర్వహించడం వల్ల విద్యార్థుల విద్యా భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందని తల్లిదండ్రులు భారీ మొత్తంలో రుసుములు చెల్లిస్తున్నప్పటికీ చట్టాలను ఉల్లంఘిస్తూ విద్యాసంస్థలను నిర్వహించడం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. విద్యాశాఖ అధికారులు వెంటనే ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్రమాలు నిర్ధారణ అయితే తరగతులను తక్షణమే సీజ్ చేసి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే జిల్లా పరిపాలనాధికారి జిల్లా విద్యాశాఖాధికారి మండల విద్యాశాఖాధికారులు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు చరణ్, ప్రేమ్, గణేష్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# మానని గాయాలతో ముప్పు

మధుమేహం కారణంగా ప్రతీ ఏడాది సుమారు లక్షమంది కాలు తొలగించు కోవాల్సిన పరిస్థితి ఎదుర్కొంటున్నారని వైద్యులు పేర్కొంటున్నారు. మధుమేహ రోగుల్లో ప్రతీ నలుగురిలో ఒకరికి జీవితకాలంలో ఒకసారి అయినా పాద పుండు (ఫుట్ అల్సర్) వచ్చే అవకాశం ఉందన్నారు. మధుమేహం, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ ఉన్న, ధూమపానం చేసే, 50 ఏళ్లకు మించిన వారు వాస్కులర్ వ్యాధులకు ఎక్కువగా గురయ్యే ప్రమాదం ఉందన్నారు.దేశంలో పెరుగుతున్న మధుమేహం కారణంగా రక్తనాళాల వ్యాధులు (వాస్కులర్ డిసీజెస్) ఆందోళనకర స్థాయికి చేరుకున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాస్కులర్ సొసైటీ ఆఫ్ ఇండియా గణాంకాల ప్రకారం.. దేశంలో వాస్కులర్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన తక్కువగా ఉంది. ప్రారంభ దశలో గుర్తించి చికిత్స తీసుకుంటే వికలాంగత్వం, అవయవాల తొలగింపు వంటి సమస్యలను చాలా వరకు నివారించవచ్చని నిపుణులు చెబుతున్నారు.




**తొలి హెచ్చరిక ఇలా..**

నడిచేటప్పుడు వచ్చే కాళ్ల నొప్పిని చాలా మంది వయస్సు పెరిగిన కారణంగా భావిస్తారు. కానీ అది కాళ్లకు రక్తాన్ని సరఫరా చేసే ధమనులు మూసుకుపోతున్న తొలి హెచ్చరిక కావచ్చునని వైద్యులు వివరించారు. కాళ్ల వాపు, పాదాలు చల్లబడటం, మానని గాయాలను నిర్లక్ష్యం చేయొద్దంటున్నారు.

# ఉపాధ్యాయుల హక్కుల పోరు

## ఆగస్టు 7 నుండి ఆందోళనలు

● **ఉపాధ్యాయ సమస్యలపై పోరాట కార్యాచరణ విడుదల**



**పరిగి, ఆగస్టు 07 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి దశలవారీగా పోరాటం నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పరిగి మండల శాఖ ఆధ్వర్యంలో ఇబ్రహీం పూర్, గడిసింగపూర్, హీర్య నాయక్ తండ, రూఫ్ ఖాన్ పేట్, రంగం పల్లి, మిట్టకోడూర్ తదితర పాఠశాలల్లో సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దశరథ మాట్లాడుతూ... ఉపాధ్యాయ సమస్యలన్నీ విద్యారంగ సమస్యలేనని, వాటి పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విద్యాశాఖ అధికారుల వైఖరి వల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు క్రమంగా మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యారంగానికి 15 శాతం నిధుల కేటాయింపు హామీని విస్మరించారని, నాణ్యమైన విద్య పేరుతో పాఠశాలల కుదింపుకు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభిస్తున్నామని ఘనంగా ప్రకటించినప్పటికీ కేవలం ప్రాథమికోన్నత ముందస్తు తరగతికే పరిమితం చేశారన్నారు. ఈ తరగతులను మధ్యాహ్నం 12:00 గంటల వరకే నడపాలనడం సరికాదని, ప్రైవేటు పాఠశాలల్లో సాయంత్రం 4:00 గంటల వరకు నడుస్తుంటే, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం తర్వాత పసి పిల్లలను ఎవరు చూసుకుంటారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారని తెలిపారు.ప్రాథమిక విద్యకు నష్టదాయకమైన ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 25 ను సవరించాలని కోరుతున్నా స్పందన లేదని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు, 50 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేశారు. నూతన జిల్లాలకు జిల్లా విద్యాధికారి, రెవెన్యూ డివిజన్‌కు ఒక ఉప విద్యాధికారి, అన్ని మండలాలకు మండల విద్యాధికారి పోస్టులు మంజూరు చేయాలన్నారు. రాష్ట్రపతి ఉత్తర్వులు 2018 కి అనుగుణంగా సర్వీసు నిబంధనలు రూపొందించాలని, ఆగస్టు 15 లోగా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని కోరారు. ఉపాధ్యాయ అర్హత పరీక్షలో సర్వీసు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రత్యేక ఉపాధ్యాయ అర్హత పరీక్షను సబ్జెక్టు వారీ పత్రాలతో నిర్వహించాలని డిమాండ్ చేశారు. నిశ్చిత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని, ఉత్తర్వు 57 ప్రకారం 2003 ఉపాధ్యాయ ఎంపిక పోటీ పరీక్ష అభ్యర్థులకు పాత పింఛను వర్తింపజేయాలన్నారు. వెనుకబడిన తరగతుల, గిరిజన సంక్షేమ వసతి పాఠశాలల వేళలు మార్చాలని, ఆదర్శ పాఠశాలలను, ఎయిడెడ్ పాఠశాలలను విద్యాశాఖలో విలీనం చేయాలని కోరారు. కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలు, పట్టణ నివాస పాఠశాలలు, సమగ్ర శిక్ష తాత్కాలిక ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఉత్తర్వు 317 బాధితులకు న్యాయం చేయాలని, ఉతర్వు 190 అమలు చేయాలని స్పష్టం చేశారు. 5 వాయిదాల కరువు భత్యాన్ని వెంటనే ప్రకటించాలని, వేతన సవరణ సంఘం నివేదికను తెప్పించుకుని అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను నెలకు రూ. 2000 కోట్ల చొప్పున విడుదల చేయాలని, ఆరోగ్య కార్డులను పూర్తి స్థాయిలో వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులందరూ సంఘాలకు అతీతంగా, ఐక్యంగా ఈ పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి మోయిజ్ ఖాన్, జిల్లా కార్యదర్శి కె. వెంకటయ్య, ఫెడరేషన్ సంక్షేమ నిధి రాష్ట్ర సభ్యులు బుచ్చయ్య, మండల ప్రధాన కార్యదర్శి జైపాల్, జిల్లా నాయకులు శ్రీనివాస్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుద్ధదేవ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్సీఎస్టీ బీసీలకు 50 శాతం

## రిజర్వేషన్లు కల్పించాలి




● **వేదిక ఆవిర్భావ సమావేశంలో విశారదన్ మహరాజ్**

**వికారాబాద్, ఆగస్టు 07 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** 90 శాతానికి పైగా ఉన్న సామాజిక వర్గాలకు రాజకీయాల్లో, చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదని, వారికి చట్టసభలతో పాటు అన్ని రంగాల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డాక్టర్ విశారదన్ మహారాజ్ డిమాండ్ చేశారు. బుధవారం రాత్రి వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి వేదికగా బీసీ, ఎస్సీ, ఎస్టీ ఆవిర్భావ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ విశారదన్ మహారాజ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా విశారధన్ మహారాజ్ మాటాడుతూ రాష్ట్రంలో మెజారిటీ జనాభా కలిగి ఉన్న అణగారిన వర్గాలకు రాజ్యాధికారం లభించినప్పుడే వారి జీవితాల్లో ఆశించిన మార్పులు వస్తాయని ఆయన స్పష్టం చేశారు. సమాజంలో బహుజనులు ఎదుర్కొంటున్న సమస్యలు, రాజకీయ ప్రాతినిధ్యంపై ఆయన సుదీర్ఘంగా ప్రసంగించారు. చట్టసభలతో పాటు అన్ని రంగాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.స్థానిక ప్రాంతాల్లో ఉన్న పేద వర్గాల భూములను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందంటూ, రాబోయే రోజుల్లో ఓట్లను అమ్ముకోకుండా సరైన హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాలకు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ సమన్యాయం చేకూర్చాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో వేది క రాష్ట్ర బాధ్యులు రాఘవేందర్ ముదిరాజ్, వైద్యుల సంఘం ప్రతినిధి జగన్మోహన్, రవీందర్, రాజ్ కమల్ రెడపాక, బాలయ్య ముదిరాజ్, జిల్లా సమన్వయకర్త శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ స్థానిక సంస్థల ప్రతినిధి సంతోష రాజు, పూర్వ పోలీస్ అధికారి రామస్వామి

# విద్యార్థులు మత్తు పదార్థాలకు

## బానిసలు కావద్దు

● **ఓంశాంతి బ్రహ్మకుమారీస్ పరిగి ఇన్చార్జి పద్మ,**





**పరిగి, ఆగస్టు 07 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** దేశాన్ని రసాయన ఉగ్రవాదం, మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'నశా ముక్త్ భారత్ అభియాన్' (మత్తు పదార్థాల రహిత భారత్) కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని పల్లవి జూనియర్ కళాశాలలో ఓం శాంతి బ్రహ్మకుమారీస్ పరిగి ఇన్చార్జి పద్మ, కృష్ణారెడ్డి, ల ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో చాలా మంది విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతూ తమ బంగారు భవిష్యత్తును, విలువైన జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తు అయిన యువతను మార్గనిర్దేశం చేయడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ ఈ 'నశా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి మత్తు పదార్థాల దుష్పరిణామాలను గ్రహించి, వాటికి దూరంగా ఉంటూ చదువులో రాణించాలని పిలుపునిచ్చారు.విద్యార్థి దశలోనే సరైన మార్గదర్శకత్వం అందించాలనే ఉన్నతమైన ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని వారు తెలిపారు. మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలు, శారీరక, మానసిక అనర్థాల గురించి విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి, కష్టపడి పైకి వచ్చి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవడం ద్వారా చెడు అల వాట్లకు దూరంగా ఉండవచ్చని సూచిం చారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాప కులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా జ్వరం ఉమ్మడి అనంతపురం

## జిల్లాలో ప్రబలిన సీజనల్ వ్యాధులు



**అనంతపురం:** ఉమ్మడి అనంతపురం జిల్లాను విషజ్వరాలు వణికిస్తున్నాయి. ఏ ఇంటిలో చూసినా తల, ఒళ్లు నొప్పులు, జ్వరాలతో బాధపడేవారు కనిపిస్తున్నారు. ఈ క్రమంలో ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులతో పాటు ప్రైవేటు ఆస్పత్రులు జ్వరపీడితులతో కిటికిటలాడుతున్నాయి.

**వాతావరణం ఎఫెక్ట్**

కొన్ని వారాలుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వింత వాతావరణ నెలకొంది. ఒకవైపు ఆకాశం మబ్బుపట్టి చిరుజల్లులు కురుస్తుంటే, మరో వైపు గాలిలో తేమ శాతం పెరిగి ఉక్కపోత వేధిస్తోంది. ఈ వాతావరణ మార్పుల వల్ల మానవ శరీరంలో రోగనిరోధక శక్తి క్షీణించి వైరస్‌లు వేగంగా దాడి చేస్తున్నాయి. నివాస ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు విపరీతంగా పెరిగి డెంగీ, చికున్ గున్యా వ్యాప్తికి కారణమౌతున్నాయి. తాగునీరు కలుషితమై టైఫాయిడ్ వంటి రోగాలను కలిగిస్తున్నాయి.ఈ నేపథ్యంలో ప్రజలు తీవ్రమైన ఒళ్లు నొప్పులు, కీళ్ల నొప్పులు, ఎంతకు తగ్గని తలనొప్పి, ముక్కు కారడం, పొడిదగ్గు, జ్వరంతో కనీసం ఇంటికొకరు చొప్పున బాధపడుతున్నారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ఇదే సమస్యతో డాక్టర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. ప్రతి ఇంట్లోనూ కనీసం ఇద్దరు, ముగ్గురు జ్వరం బారిన పడుతుండటంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు రోగులతో కిక్కిరిసిపోతున్నాయి. పట్టణాల నుంచి నగరం వరకూ ఇదే పరిస్థితి నెలకొందని వైద్యవర్గాలు విశ్లేషిస్తున్నాయి.

**పడిగాపులు**

'జ్వరవేడితో ఒళ్లు కాలిపోతోంది. విపరీతమైన నొప్పులతో మనసు కుదటలేకుంది. నీరసించిన నిస్సత్తువతో కూర్చోలేకపోతున్నాం. అయినా పేరు మోసిన డాక్టర్ల కోసం గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తోంది' అని పలువురు బాధితులు వాపోతున్నారు. సమీపంలోని ఆర్ఎంపీల వద్దకు వెళ్తే మూడు రోజులు మందులు రాసిస్తున్నారు. తగ్గలేదని మరోసారి సంప్రదిస్తే సెలైన్ బాటిల్ పెడుతున్నారు. దీంతో పేరు మోసిన డాక్టర్లు, ఆస్పత్రులకు పరుగులు తీయాల్సి వస్తోందని రోగులు పేర్కొంటున్నారు. అక్కడ భారీ సంఖ్యలో ఉన్న రోగులతో తమ వంతు కోసం పడిగాపులు కాయాల్సి వస్తోందని వాపోతున్నారు.

**అప్పులు చేసి చికిత్స**

సీజనల్ వ్యాధుల ప్రబలడం ప్రైవేట్ ఆస్పత్రులకు కలిసి వస్తోంది. ఓపీ చూడటానికి రూ. 300 నుంచి రూ.500. రక్త పరీక్షలకు రూ. 2వేల నుంచి రూ.5వేలు. మందులు, టానిక్‌లకు రూ.1500 నుంచి రూ.3వేలు. ఇలా ఒకసారి డాక్టర్‌తో చూపించుకోవాలంటే కనీసం రూ.5వేలు ఖర్చు అవుతోందని బాధితులు వాపోతున్నారు. కొందరు ప్రైవేట్ డాక్టర్లు అనవసర భయాలు కల్పించి ఆస్పత్రిలో అడ్మిట్ కావాలని చెబుతున్నారు. ఆస్పత్రిలో చేరితే ఐదారు రోజులకే రూ.50వేల దాకా బిల్లు వేస్తున్నారు. రోజు కూలికి వెళ్తే వచ్చేది రూ.500. అయితే ప్రాణభయంతో అప్పులు చేసి ఆస్పత్రుల్లో చేరుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

**నివారణ చర్యలేవీ**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ, మున్సిపల్ శాఖల అధికారులు యుద్ధ ప్రాతిపదికన సమన్వయంతో పనిచేసి సీజనల్ వ్యాధుల నియంత్రణపై పనిచేయాల్సి ఉంది. ప్రాథమిక వైద్య కేంద్రాల్లో డెంగీకి సంబంధించి ఎలీసా పరీక్షలు, ప్లేట్లెట్ కౌంట్ పరీక్షలు వేగంగా అందేలా అధికారులు చొరవచూపాలి. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ మురికివాడల్లో ప్రతి రోజూ ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి మందులు పంపిణీ చేయాలి. ప్రతి వీధిలోనూ దోమల నివారణకు క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయించాలి.

నిల్వ ఉన్న నీటిపై మలా థియాన్ ఆయిల్ పిచికారీ చేయించాలి. ఇలాంటి ముందస్తు నివారణ చర్యలు జిల్లాలో ఎక్కడా కనిపించడం లేదని బాధితులు గగ్గో లు పెడుతున్నారు.

# ఎక్కువ ప్రోటీన్ తింటున్నారా శరీరానికి

## కలిగే 5 ప్రమాదకర దుష్ప్రభావాలు ఇవే



కండరాల పెరుగుదల, శరీరానికి బలం కోసం ప్రోటీన్ చాలా అవసరం. కానీ అవసరానికి మించి ప్రోటీన్ తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేయకుండా, కొన్ని తీవ్రమైన సమస్యలకు కారణమవుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మూత్రపిండాలపై అధిక భారం పడే అవకాశం ఉంటుంది. ఎక్కువ ప్రోటీన్ తీసుకోవడం వల్ల కలిగే ప్రధాన దుష్ప్రభావాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..
ఇప్పటికే ఉన్న వ్యాధులు మరింత తీవ్రమవుతాయిఅధికంగా ప్రోటీన్ తీసుకోవడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు, కొన్ని రకాల క్యాన్సర్‌ల ప్రమాదం పెరిగే అవకాశం ఉందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇప్పటికే ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి.

**జీర్ణ సమస్యలు, గ్యాస్**

ఎక్కువ ప్రోటీన్ తీసుకునే వారు చాలాసార్లు ఫైబర్ ఉన్న ఆహారం తక్కువగా తీసుకుంటారు. దీంతో మలబద్ధకం, అజీర్ణం, కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు రావచ్చు. అందుకే ప్రోటీన్‌తో పాటు ఫైబర్ కూడా తగినంత తీసుకోవాలి.

**మూత్రపిండాలపై ఒత్తిడి**

అధిక ప్రోటీన్‌ను జీర్ణం చేసి వ్యర్థాలను బయటకు పంపేందుకు మూత్రపిండాలు ఎక్కువగా పని చేయాల్సి వస్తుంది. దీర్ఘకాలం ఇలా కొనసాగితే మూత్రపిండాల పనితీరుపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఇప్పటికే కిడ్నీ సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహాతోనే ప్రోటీన్ తీసుకోవాలి.

**శరీరంపై అదనపు భారం**

అవసరానికి మించి ప్రోటీన్ తీసుకోవడం వల్ల కాలేయం, ఎముకలు, మూత్రపిండాలపై అదనపు ఒత్తిడి పడుతుంది. కొందరిలో అలసట, అసౌకర్యం, జీవక్రియలో మార్పులు కూడా కనిపించవచ్చు.

**అధిక రక్తపోటు ప్రమాదం**

కొన్ని సందర్భాల్లో అధిక ప్రోటీన్ ఆహారం అధిక రక్తపోటు సమస్యను పెంచే అవకాశం ఉంది. ఇప్పటికే బీపీ ఉన్నవారు వైద్యుల సూచనల మేరకే ప్రోటీన్ ఆహారం తీసుకోవాలి. లేకపోతే గుండెపోటు, పక్షవాతం వంటి సమస్యల ప్రమాదం పెరగవచ్చు.

**గుర్తుంచుకోవాల్సిన విషయం**

ప్రోటీన్ మన శరీరానికి అవసరమే. కానీ అది కూడా పరిమితిలోనే తీసుకోవాలి. ప్రోటీన్‌తో పాటు కార్బోహైడ్రేట్లు, మంచి కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు సమతుల్యంగా ఉండే ఆహారమే ఆరోగ్యానికి మంచిది. రోజుకు ఎంత ప్రోటీన్ అవసరమో తెలుసుకోవడానికి డైటీషియన్ సలహా తీసుకోవడం ఉత్తమం.

# కంటిపాప జాగ్రత్త చిన్నారుల్లో మయోపియా ముప్పు



మీ పిల్లలకు బ్లాక్ బోర్డుపై రాసిన అక్షరాలు స్పష్టంగా కనిపించడం లేదా.. టీవీకి చాలా దగ్గరగా కూర్చోవడం, దూరంలోని వస్తువులను చూడటానికి కళ్లను ముడుచుకోవడం చేస్తున్నారా.. ఈ లక్షణాలను చాలామంది తల్లిదండ్రులు సాధారణంగా కళ్లజోడు అవసరమని భావిస్తారు. ఇవి పిల్లల్లో వేగంగా పెరుగుతున్న మయోపియా (దగ్గరి చూపు) ప్రారంభ సంకేతాలు కావచ్చని ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, 21వ శతాబ్దంలో అత్యంత వేగంగా పెరుగుతున్న ప్రజారోగ్య సమస్యల్లో మయోపియా ఒకటి. డిజిటల్ పరికరాల వినియోగం పెరగడం, మొబైల్, టాబ్లెట్, కంప్యూటర్లపై ఎక్కువసేపు చదవడం, బయట ఆటలు తగ్గిపోవడం వంటి మార్పులతో పట్టణ ప్రాంతాల్లో పాఠశాల విద్యార్థుల్లో మయోపియా కేసులు పెరుగుతున్నాయని వైద్యులు వివరించారు.

**మయోపియా అంటే..**

మయోపియా ఉన్న పిల్లలకు దగ్గరలోని వస్తువులు స్పష్టంగా కనిపిస్తాయి. కానీ దూరంలోని వస్తువులు మసకగా కనిపిస్తాయి. మయోపియా రావడానికి జన్యుపరమైన, పర్యావరణ కారణాలు రెండూ ఉంటాయి. మయోపియా చిన్న వయస్సులోనే ప్రారంభమై పిల్లల ఎదుగుదలతో పాటు పెరిగే అవకాశం ఉంది. కళ్లజోడుతో చూపును సరిచేయవచ్చు కానీ వ్యాధి పురోగతిని నియంత్రించకపోతే కంటి ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావం చూపుతుందని వైద్యులు పేర్కొన్నారు. సరైన పవర్ ఉన్న కళ్లజోడు ధరించడం, ప్రత్యేక మయోపియా 8 కంట్రోల్ కళ్లజోడు లెన్స్‌లు, కొన్ని ప్రత్యేక కాంటాక్ట్ లెన్స్‌లు, నేత్ర వైద్యుల పర్యవేక్షణలో తక్కువ మోతాదు అట్రోపిన్ కంటి చుక్కలు వేసుకోవడం చేయాలని చెబుతున్నారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో ప్రకాష్ అంబేద్కర్ భేటీ



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో వంచిత్ బహుజన్ అగాడీ అధినేత ప్రకాష్ అంబేద్కర్ గురువారం హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్ బంజారాహిల్స్ లోని నివాసంలో కేటీఆర్‌తో ప్రత్యేకంగా సమావేశమై పలు అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రులు జగదీష్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను, పార్టీ నాయకులను కేటీఆర్ పరిచయం చేశారు. భేటీ అనంతరం ప్రకాష్ అంబేద్కర్‌ను కేటీఆర్ శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

## గొప్ప పరిపాలన దక్షుడు జయశంకర్ సార్ కేయూ రిజిస్ట్రార్

**హనుమకొండ చౌరస్తా :** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గొప్ప పరిపాలన దక్షుడు, తెలంగాణ సాధనకు జీవితాంతం అంకితభావంతో కృషి చేసిన మహనీయుడని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం ) అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ 92వ జయంతిని పురస్కరించుకుని గురువారం ఆడిటోరియం ప్రాంగణంలోని బీసీ సెల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాంచంద్రం మాట్లాడుతూ జయశంకర్ ప్రతి ప్రసంగం వాస్తవాలు, గణాంకాలతో కూడినదని, నిబద్ధతకు ఆయన నిలువెత్తు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ ప్రొఫెసర్ బి.వెంకట్రామిరెడ్డి, కంట్రోలర్ కట్ల రాజేందర్, పి.కరుణాకర్, ఎం.లింగయ్య, పుల్లా శ్రీనివాస్, సంగాల మల్లేశ్వర్, ఆర్.కృష్ణయ్య, తిరునహరి శేషు, ఈసం నారాయణ, పాలక మండలి సభ్యురాలు అనితారెడ్డి, రమ, చిర్రా రాజు, బి.సురేష్‌లాల్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## జయశంకర్ సార్ కేసీఆర్‌కు మించి మొండితనం

### ఉన్న నాయకుడిని ఒక్కరిని చూపించండి అనేవారు కేటీఆర్



**హైదరాబాద్ :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కిం గ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భం గా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎందుకు మీరు కేసీఆర్‌ను అంత నమ్ముతరని చాలా మంది జయశంకర్‌సార్‌ను అడిగేది. ఆయన ఎప్పు డూ అనేది ఒక మాట అనేవారు.. కేసీఆర్‌కు మించి దక్షత, కమిట్‌మెంట్, తెలంగాణ సాధించాలనే మొండితనం ఉన్న నాయకుడిని ఒక్కరిని చూపించండి.. నేను మీ వెంబడి నడుస్తా అని అనేవారు. ఆయన మొహమాట ం కూడా పడేది కాదన్నా రు.దేవేందర్ గౌడ్ పార్టీ పెడితే వెళ్లి మీరు పోవొద్దు సార్ కేసీఆ ర్‌తో అసోసియేట్ అయి ఉన్నరని అంటే జయ శంకర్ సార్ ఒక మాట చెప్పిండు.. ఎన్ని పార్టీలు వస్తే అంత మంచిది ఏం కాదు.. తెలంగాణ రాష్ట్రం రావాలే.. ఆ రాష్ట్రం వచ్చే క్రమంలో నేను వాళ్లకు తెలంగాణ కోసం స్పర్ధ లేకుండా, సమాంతరంగా పనిచే యండి.. ఒకరికి ఒకరు కలహించు కోకండి.. ఎవరు చేసిన అల్టిమేట్‌గా మీరందరూ కోరుతున్నది తెలంగాణే కదా..చెప్పి వస్తన న్నారు. తెలంగాణ ఉద్యమం సమయం లో ఎన్ని కొత్త పార్టీలు పుట్టినా, వారికి తాత్కాలిక భావసా రూప్యత లేకపోయినా, లక్ష్యసారూప్యత ఉండా లని బలంగా వాదించి న గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కేటీఆర్ అన్నారు.తెలంగాణలో మళ్లీ నీళ్లకు అన్యాయం చేసే ప్రయత్నం జరుగుతు ందని హరీష్ రావు ప్రెస్‌మీట్ పెట్టారని కేటీ ఆర్ తెలిపారు. తెలంగాణకు సంబంధిం చిన 7 ప్రాజెక్టులను రద్దు చేయాలని కేంద్ర ప్రభు త్వాన్ని ఏపీ ప్రభుత్వం అడుగుతుంది. ఢిల్లీ పార్టీ చేతుల్లో జుట్టు ఉంటే వాళ్లు ఆడించినట్లే ఆడాలి. అదే తెలంగాణ కోసం పుట్టిన పార్టీ అధికారంలో ఉంటే ఆ పరిస్థితి ఉంటుం దా.. అని కేటీఆర్ అడిగారు. లోక్‌సభలో తెలం గాణ విభజనను పాకిస్తాన్‌తో పోలిస్తే ఒక్క బీజేపీ, కాంగ్రెస్ ఎంపీ అయినా మాట్లాడ ిండా. అదే మనవాడు ఉంటే గల్లా పట్టి అడిగే వాడని అన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థులకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి బీఆర్ఎస్వీ డిమాండ్

**సూర్యపేట :** ఇంజనీరింగ్ విద్యార్థులను 'క్రిమినల్ వేస్ట్ ' అని వ్యాఖ్యానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్వీ నాయకులు డిమాండ్ చేశారు. సీఎం వ్యాఖ్యలకు నిరసనగా సూర్యాపేట జిల్లాలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులతో కలిసి బీఆర్ఎస్వీ నిరసన వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా విద్యార్థి విభాగం నాయకులు బంటు సందీప్ మాట్లాడుతూముఖ్యమంత్రి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని అన్నారు. ఉన్నత విద్యను అభ్యసిస్తూ దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కృషి చేస్తున్న లక్షలాది మంది ఇంజనీరింగ్ విద్యార్థులను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. విద్యార్థుల సమస్యలకు పరిష్కారాలు చూపాల్సిన ప్రభుత్వం, వారిని కించపరిచే విధంగా మాట్లాడడం సమంజసం కాదనీ అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థుల ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, క్యాంపస్ ప్లేస్‌మెంట్లు , ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై ప్రత్యేక కార్యాచరణ ప్రకటి ంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమ ంలో బీఆర్ఎస్వీ నాయకులు చామకూరి మహేందర్, మీసాల వెంకట్, పల్లెటి సృజాన్, పడిదల క్యాండీ, పడిదల విన్ను, బంటి, శ్రీరా మ్, అంజి, తదితరులు పాల్గొన్నారు.



## జయశంకర్ సార్ సిద్ధాంతాలతో తెలంగాణ రాష్ట్రం సాధ్యం

**నల్లగొండ :** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త (ప్రొఫెసర్ జయశంకర్) సార్ చూపిన మార్గం, సిద్ధాంతాల వల్లనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని నల్లగొండ నాయకులు అన్నారు. సార్ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న జయశంకర్ విగ్రహానికి నల్లగొండ జడ్పీ మాజీ చైర్మన్, మాజీ జిల్లా అధ్యక్షులు బండా నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ కాలంలో కేసీఆర్ కు వెన్నుదన్నుగా ఉండి తెలంగాణ రాష్ట్ర సాధనకు తమ సంపూర్ణ సహకారాన్ని అందించారని కొనియాడారు.జయశంకర్ సార్ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అవమానకరంగా ప్రవర్తిస్తుందని ఆరోపించారు. నల్లగొండలోని సార్ విగ్రహానికి అలంకరణ చేసి దండలు వేసే పరిస్థితి కూడా లేకపోయిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు తూట్లు పొడుస్తూ పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ మాజీ చైర్మన్ గుండె వెంకటేశ్వర్లు, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సింగం రామ్మోహన్, అభిమన్యు శ్రీనివాస్, కంచనపల్లి రవీందర్ రావు, లోడంగి గోవర్ధన్, కొండూరు సత్యనారాయణ, జమాల్ ఖాద్రి , సిరిగిరి వెంకట్ రెడ్డి, అయితగోని యాదయ్య,,మారగొని గణేష్, దొడ్డి రమేష్, బనావత్ దీప్లా, రత్నగిరి శ్రీని , రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు .



## ఆగస్టు 15 నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ



**హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా 1.05 కోట్ల కొత్తగా మంజూరైన లామినేటెడ్ ప్రజాపంపిణీ వ్యవస్థ రేషన్ కార్డులను ప్రభుత్వం పంపిణీ చేయనున్నది. స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్టు 15 నుంచి పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారిక మెమో జారీ చేశారు.ఈ ప్రకటనలో పేర్కొన్న విషయాలు.. కొత్తగా అర్హత పొందిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.సంగారెడ్డిలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించనుండగా, అదే సమయంలో రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రతి నియోజకవర్గంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సమన్వ యంతో జిల్లా యంత్రాంగం ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలి.

ఆగస్టు 15న మధ్యా హ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంట ల వరకు రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలి. లబ్ధిదారుల జాబితాల ఖరారు నుం చి కార్డుల ముద్రణ, రవాణా, పంపిణీ కేంద్రాల ఏర్పాట్లు, ప్రజా సౌకర్యాలు, మీడియా ప్రచారం, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ వరకు అన్ని ఏర్పాట్లను సమగ్రంగా పూర్తి చేయాలి.

## గుడ్ న్యూస్ జొన్న రైతులకు రూ 994 కోట్లు జమ



**హైదరాబాద్:** జొన్న రైతులకు రూ.994 కోట్లు జమ చేశామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుప్రకటించారు. 1.01 లక్షల మంది రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేసినట్లు స్పష్టం చేశారు. దేశానికే ఆదర్శంగా తెలంగాణ జొన్న కొనుగోలు విధానాన్ని తీసుకువచ్చామని ప్రస్తావించారు. ఎంఎస్పీతో రికార్డు స్థాయిలో జొన్నల కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. రైతు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర అందిస్తున్నామని తెలిపారు. అమలు మరో 10 జిల్లాలకు విస్తరిస్తున్నామనిమంత్రి తుమ్మల వ్యాఖ్యానించారు. ఎరువుల విక్రయాల్లో డిజిటల్ పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఆధార్‌తో ఎరువుల కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. రియల్‌టైమ్ స్టాక్ సమాచారం తమకు ఉందని వెల్లడించారు. బ్లాక్ మార్కెటింగ్‌కు ఖీఖీూ వ్యవస్థ చెక్ చెబుతుందని తెలిపారు. ఆయిల్ పామ్ విస్తరణపై అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. అన్నదాతలకు వెంటనే ఆయిల్ పామ్ మొక్కలు అందించాలని సూచించారు. డ్రిప్ ఏర్పాటు ఆలస్యం కాకూడదని చెప్పారు. గ్రామాల్లో రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు. యువ ఆవిష్కర్తలకు ప్రభుత్వం పూర్తి ప్రోత్సాహం అందజేస్తోందని పేర్కొన్నారు. హ్యాండ్లూమ్ హ్యాకథాన్-2026 విజేతకు మంత్రి సన్మానించారు. జాతీయ ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థి వగ్గు శ్రీరామ్‌కు అభినందనలు తెలిపారు. నేతన్నల కోసం వినూత్న 'ఎర్గోనామిక్ బ్యాక్ సపోర్ట్' మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు.

### ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి తెలంగాణ సీఎంగా ఉన్నారు

## రేవంత్‌పై హరీశ్ ఫైర్



**సిద్దిపేట:** సిద్దిపేట ప్రాంతంతో ప్రొఫెసర్ జయశంకర్‌కు ఎంతో అనుబంధం ఉండేదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం హరీశ్ మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ పోరాటం, జయశంకర్ సారు ఆరాటం వల్లే అని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఏ రోజూ కూడా జై తెలంగాణ అనలేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి తెలంగాణ సీఎంగా ఉన్నారని విమర్శించారు. గోదావరిలో 380 ుఫజల నీళ్లు కేసీఆర్ నాయకత్వంలో హక్కుగా సాధించామని గుర్తుచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3 సంవత్సరాల్లో ఒక్క ప్రాజెక్ట్‌కు కూడా అనుమతి తీసుకోలేదని మాజీ మంత్రి విమర్శించారు. చరిత్రలోనే అనుమతి ఇచ్చిన ప్రాజెక్టులను రద్దు చేయాలని, రివ్యూ చేయాలని మొదటిసారి వచ్చిందని అన్నారు. గతంలో 18 వరకు సమావేశాలు జరిగాయని.. అజెండాలో తెలంగాణ ప్రాజెక్టులను పునఃసమీక్షించాలని, ప్రాజెక్టులను రద్దు చేయాలని ఎప్పుడూ రాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి అజెండా మార్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మీటింగ్‌ను బహిష్కరించాలని మాజీ మంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోలేకపోతోందని ప్రశ్నించారు. సమ్మక్క- సారక్క ప్రాజెక్ట్‌కు 47 ుఫజల హైడ్రాలజీ క్లియరెన్స్ వచ్చాక ప్రభుత్వం ఎందుకు వదులుకుంటుందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ూాూ్రా స్టేజ్ 2కు సమ్మక్క సారక్క నీళ్లు అవసరమన్నారు. ఒప్పందం చేసుకుందని హరీశ్ రావు ఆరోపించారు.

# ఏపీ మోడల్ స్కూల్స్ ఉద్యోగులకు గుడ్ న్యూస్




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 సంవత్సరాల నుంచి 62 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్థిక శాఖ జారీ చేసిన జీవోఎంఎస్ నం.45కు అనుగుణంగా పాఠశాల విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది.ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ జి.ఓ. ఎం.ఎస్. నం.18ను విడుదల చేసింది. మోడల్ స్కూల్స్‌లోని ప్రతి ఉద్యోగికి ఈ పెంపు వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వుల అమలుకు సంబం ధించి తక్షణమే తగిన చర్య లు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్ట ర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో మోడల్ స్కూల్స్ సిబ్బంది సంతో షం వ్యక్తం చేస్తున్నారు.

# కావలిలో వైసీపీకి మరో షాక్
## మండల కన్వీనర్ రాజీనామా




**నెల్లూరు:** నెల్లూరు జిల్లా కావలి వైసీపీలో అసంతృప్తి మరింత పెరుగుతోంది. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. బోగోలు మండలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైఎస్ జగన్ ఫొటోను ఏర్పాటు చేసి మాట్లాడిన మద్దిబోయిన వీర రఘు.. మండల కన్వీనర్ పదవితో పాటు రాజకీయా లకు కూడా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటిం చారు. ఈ సందర్భంగా ఆయన భావోద్వేగా నికి గురై బోరున విలపించారు. పార్టీ కోసం ఎంతో కష్టపడ్డప్పటికీ తగిన గుర్తింపు, గౌరవం దక్కలేదనే ఆవేదనను వ్యక్తం చేసిన ట్లు సమాచారం.మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఏకపక్ష నిర్ణయాల వల్లే పార్టీ నేతలు ఒక్కొక్కరుగా దూరమవుతు న్నారని స్థానికంగా చర్చ జరుగుతోంది. ఇట వల బోరుగడ్డ, దగదర్తి తాళ్లూరి వర్గానికి చెందిన నేతలు పార్టీకి దూరం కాగా, ఇప్పుడు బోగోలు మండలానికి చెందిన వీర రఘు కూడా రాజీనామా చేయడం కావలి వైసీపీలో అంతర్గత విభేదాలను మరోసారి బయ టపెట్టింది. ఇప్పటికే కావలి పట్టణంలోని పలువురు కీలక నేతలు కూడా పార్టీకి దూరంగా ఉండటం రాజకీయంగా ప్రాధాన్య ం సంతరించుకుంది.

# ఏపీ కేబినెట్ ముందుకు
## 30కి పైగా అజెండా అంశాలు



**అమరావతి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం సచివాలయంలో జరగనుంది. ఈ సమావేశంలో 30కి పైగా కీలక అజెండా అం శాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకా శం ఉంది. 'అమరావతి ఐ' ప్రాజెక్టుకు రీ-టెండర్లు పిలవడంతో పాటు, ఈ ప్రాజెక్టు కోసం గరిష్ఠంగా 10 ఎకరాల అదనపు భూమిని లీజుకు ఇవ్వాలనే ప్రతిపాదనపై నిర్ణ యం తీసుకునే అవకాశం ఉంది. క్వాంటమ్ వ్యాలీ ట్విన్ టవర్స్ నిర్మాణ పనులను ఎల్ అండ్ టీ కు అప్పగించడంపై చర్చిం చను న్నారు. రూ.1,002.49 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టుకు రుణ సమీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశముంది.మ్యాచ్ జరుగుతుండగా పడిన పిడుగు.. ప్లేయర్ మృతిఅసెంబ్లీ, హైకో ర్టు భవనాల డిజైన్ల కోసం అదనపు కన్సల్టెన్సీ వ్యయంపై కేబినెట్‌లో చర్చ జరగనుంది. ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయాన్ని రూ.206.60 కోట్లకు పెంచే ప్రతిపాదనను మంత్రివర్గం పరిశీ లించనుంది. అమరావతిలో భూ కేటా యింపులపై జీఓఎమ్ చేసిన సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదం తెలుపనుంది. ల్యాండ్ పూలింగ్ రైతులకు చెల్లించాల్సిన యాన్యుటీ కోసం రూ.300 కోట్ల రుణానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉంది. వైకుంఠపురం ఇనాం భూముల వివాద పరిష్కారంపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. దేవాదా య శాఖకు రూ.122.20 కోట్ల చెల్లింపుపై మంత్రివర్గం చర్చించనుంది.విశాఖపట్నంలోని వెలంపేట స్లమ్ పునరాభివృద్ధికి ప్రత్యేక సడలి ంపులు కల్పించే ప్రతిపాదనను కేబినెట్ పరిశీలించనుంది. 177 పేద కుటుంబాలకు రూ.28.44 కోట్ల వ్యయంతో గృహ నిర్మాణ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. భీమవరం, మార్కాపురం, నంద్యాలలో కొత్త అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల ఏర్పాటుతో పాటు పలు యూడీఏల పరిధుల మార్పులు, విలీనాలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉం ది. 'పాదచారుల భద్రత విధానం--2026'కు కేబినెట్ ఆమోదం తెలపనుంది. రాష్ట్రవ్యా ప్తంగా ఫుట్‌పాత్‌ల అభివృద్ధి, రోడ్ సేఫ్టీ ఆడిట్ల అమలుకు కొత్త విధానంపై చర్చించనున్నారు. విద్యా, వైద్య సంస్థలకు కేటాయించిన భూము ల లీజు గడువును పొడిగించేందుకు అవసం మైన చట్ట సవరణలపై మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది. మున్సిపల్ భూముల లీజులను 25 ఏళ్లకు మించి పునరుద్ధరించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశముంది. ఆంధ్రప్రదేశ్ దిశా బిల్లు సవరణలపై కేబినెట్ చర్చిం చనుంది. చేపల, రొయ్యల సాగు ఫారాలకు యూనిట్‌కు రూ.1.50 రాయితీ విద్యుత్ టారిఫ్‌ను 2026 జూన్ 1 నుంచి కొనసా గించే ప్రతిపాదనపై మంత్రివర్గం చర్చించే అవకాశం ఉంది.

# రెయిన్ అలర్ట్ మూడు రోజుల పాటు వర్షాలు




**విశాఖ:** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని తుపాను హెచ్చరికల కేంద్రం డైరెక్టర్ మూర్తి తెలిపారు. ఉపరితల ఆవర్తనం కారణంగా నుంచి వరుసగా మూడు రోజుల పాటు వానలు కురవనున్నట్లు ఆయన వెల్లడిం చారు. వాయువ్య బంగాళాఖాతం, ఉత్తర ఒడిశాపై ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని, ఇది సముద్ర మట్టానికి 900 మీటర్ల ఎత్తులో కొనసాగుతోందని మూర్తి పేర్కొన్నారు.
ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఏపీలోని పలు ప్రాంతాల్లో ఈరోజు, రేపు, ఎల్లుండి వర్షాలు పడే అవకాశం ఉందని మూర్తి వెల్లడించారు. ఉత్తర, దక్షిణ కోస్తా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురవనున్నట్లు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఉరుములతో కూడిన జల్లులు పడే సమయంలో ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని హెచ్చరించారు. ముఖ్యం గా రైతులు, వ్యవసాయ కూలీలు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని తుపాను హెచ్చరికల కేంద్రం డైరెక్టర్ మూర్తి సూచి ంచారు.

# గుంతకల్లు మీదుగా ప్రత్యేక రైళ్లు




**గుంతకల్లు(అనంతపురం):** ప్రయాణికుల రద్దీ దృష్ట్యా గుంతకల్లు డివిజన్ మీదుగా రెండు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వే అధికా రులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కోయంబత్తూరు-జైపూర్ ప్రత్యేక వీక్లీ (06181) రైలును ఈనెల 13వ తేదీ నుంచి సెప్టెంబరు 3వ తేదీ వరకూ బుధవారాలలో నడపనున్నట్లు తెలియజేశారు. ఈ రైలు పేర్కొన్న తేదీల మధ్య గురువారాలలో నాలు గు ట్రిప్పులు నడుస్తుందన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (06182)ను ఈ నెల 16 నుంచి సెప్టెంబరు 6వ తేదీ వరకూ ఆదివా రాలలో నాలుగు ట్రిప్పులు నడపనున్నట్లు తెలిపారు.ఈ రైలు తిరుప్పూర్, ఈరోడ్, సేలం, జోలార్‌పట్టై, కాట్పాడి, రేణిగుంట, కడప, యర్రగుంట్ల, గుత్తి, డోన్, కర్నూలు సిటీ, గద్వాల, మహబూబ్‌నగర్, కాచిగూడ, కామారెడ్డి, నిజామాబాద్, బాసర, ముద్‌ఖేడ్, హుజూర్ సాహెబ్ నాందేడ్, పూర్ణా, హింగోలి డెక్కన్, వాసిం, అకోలా, మల్కాపూర్, భూసా వల్, జల్గావ్, ధరన్‌గావ్, ఉద్నా, భరుచ్, వడోదర, గోధ్రా, రత్లాం, జవోరా, మంద్‌సోర్, నిమచ్, ఛత్తీస్?ఘడ్, భిల్వారా, బిజయ్‌నగర్, నాసిరాబాద్, అజ్మీర్, కిషన్‌గర్ స్టేషన్ల మీదుగా వెళ్తుందన్నారు.అలాగే బాంద్రా టెర్మినల్-వెలంకని ప్రత్యేక రైలు (09059)ను ఈ నెల 27వ తేదీ, సెప్టెంబరు 1వ తేదీలలో రెండు ట్రిప్పులు నడపనున్నామన్నారు. దీని తిరుగు ప్రయాణపు రైలు (09060) ఈ నెల 30, సెప్టెంబరు 4 తేదీలలో రెండు ట్రిప్పులు నడుస్తుందన్నారు. ఈ రైలు బోరివాలి, వసాయ్ రోడ్, పన్వేల్, కర్జత్, లోనావాలా, పూనా, దౌండ్, షోలాపూర్, వాడి, యాద్గిర్, క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం రోడ్డు, ఆదోని, గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, యర్ర గుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట, కాట్పాడి, వెల్లూరు కంటోన్మెంటు, తిరువన మలై, విల్లుపురం, మయిలదుతురై, నాగపట ్టణం స్టేషన్ల మీదుగా వెళ్తుందన్నారు.

# విశాఖపట్నం నుంచి కొత్త రైళ్ల కోసం ప్రతిపాదన జీఎం సందీప్ మాథుర్



**విశాఖపట్నం:** వచ్చే ఏడాది గోదావరి పుష్కరా లకు సిద్ధంగా ఉన్నామని దక్షిణ కోస్తా రైల్వే జోన్ జీఎం సందీప్ మాథుర్ స్పష్టం చేశారు. ఈ పుష్కరాలు నేపథ్యంలో మూడు రైల్వేస్టేషన్లు.. రాజమండ్రి, గోదావరి, కొవ్వూ రు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గురు వారం విశాఖపట్నంలో ఆయన మాట్లా డుతూ.. విశాఖ రైల్వేస్టేషన్ అభివృద్ధి చేస్తున్నా మని చెప్పారు. ఈ రైల్వేస్టేషన్‌లో అదనంగా 6 నూతన రైల్వే ప్లాట్ ఫారమ్‌లు, 6 కొత్త రైల్వే లైన్లు వేయనున్నట్లు వివరించారు. నూతన ఎలక్ట్రానిక్ సిగ్నల్ వ్యవస్థ కూడా వస్తుందని అన్నారు. మరిన్ని కొత్త రైళ్లు విశాఖ నుంచి ప్రారంభిస్తామని చెప్పారు. బళ్లారి వైపు రైళ్లు పెంచుతున్నామని చెప్పారు.తిరుపతికి ట్రాఫిక్ అధికంగా ఉందన్నారు. విజయ వాడలో ఆటో మేటిక్ సిగ్నల్ వ్యవస్థను అభి వృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. మరిన్ని రైళ్ల లో కవచ్ వ్యవ స్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలి పారు. అయితే విశాఖపట్నం నుంచి ఇప్పటికే అనేక కొత్త రైలు ప్రతిపాదన చేశామని ఆయన గుర్తు చేశారు. రైల్వే బోర్డు అంగీ కరించిన తరవాత విశాఖ నుంచి పూర్తి షెడ్యూ ల్‌తో అవి నడు స్తాయని జీఎం సందీప్ మాథుర్ పేర్కొన్నారు.కోటి పల్లి - నరసాపురం రైల్వే లైన్ కోసం ప్రభుత్వం నుంచి కొంత భూమి అవసరం అవుతుం దని.. దీనిపై ప్రభుత్వంతో సంప్రది ంపులు జరుపుతున్నామన్నారు. పలు వందే భారత్ రైళ్లు విశాఖపట్నం వస్తున్నాయని గుర్తు చేశారు. ఇప్పటికే గోదావరి ఉప నదులపై వంతెనల నిర్మాణాన్ని కొంత పూర్తి చేశామని వివరించారు. నరసాపురం- బెంగళూరు, తిరుపతి-విశాఖపట్నం మధ్య నడిచే రైళ్లను రెగ్యులర్ చేస్తున్నట్లు వివరించారు. విజయ వాడ, గుంతకల్లు డివిజన్లతో చర్చలు జరిపా మన్నారు. కృష్ణపట్నం పోర్ట్ ఉత్పత్తి పెరుగు తోందని వివరించారు. ఈ ఏడాది 108 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంతో ముందు కు వెళ్తున్నామని వెల్లడించారు.

# సాలకట్ల బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి టీటీడీ అదనపు ఈవో



**తిరుమల :** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి (అధికా రులను ఆదేశించారు. తిరుమల పద్మావతి అతిథి గృహంలోని సుధర్మ సమావేశ మంది రంలో గురువారం నిర్వహించిన బ్రహ్మోత్స వాల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్స వాలను నిర్వహించనున్నామని వివరించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ బస్సుల సంఖ్యను అవసరానికి అనుగుణంగా పెంచాలని సూచి ంచారు. చిన్నారులు తప్పిపోకుండా చైల్డ్ ట్యాగ్‌ల పంపిణీని విస్తృతంగా చేపట్టాలని కోరారు. విద్యుత్ కేబుళ్లు, తాత్కాలిక విద్యుత్ వ్యవస్థల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకు ండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశి ంచారు.ముఖ్యంగా గరుడ వాహనం, చక్రస్నానం రోజున అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని సూచించారు. తిరుపతి జేఈవో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో 25 రాష్ట్రాలకు చెందిన కళా బృందాల తో పాటు సింగపూర్, జర్మనీ నుంచి కూడా కళా బృందాలు వచ్చేలా చర్యలు చేప ట్టామని తెలియజేశారు. ఈ సమీక్షలో టీటీడీ జేఈవో డాక్టర్ ఏ.శరత్, సీవీఎస్వో మురళీ కృష్ణ, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## గుంటూరులో వైసీపీ నేత
# అంబటి రాంబాబుపై కేసు నమోదు



**గుంటూరు:** వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై కేసు నమోదు అయ్యింది. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌పై అంబ టి అసత్య ప్రచారం చేశారంటూ జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు ఫిర్యాదు చేశా రు. రాజకీయ విద్వేషాలు, ప్రజాశాంతికి భం గం కలిగించేలా వీడియో పోస్ట్ చేశారం టూ ఫిర్యాదులో పేర్కొన్నారు. టీడీపీ నేత ఫిర్యా దుతో అరండల్ పేట పోలీస్‌స్టేషన్‌లో అంబ టిపై కేసు నమోదు అయ్యింది. సెక్షన్ 356, 353, 352, 61(2), 3(5) దీమా కింద పోలీసులు కేసు నమోదు చేశారు.ఇదే వ్యవ హారానికి సంబంధించి ఇప్పటికే ఫిక్షన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యానీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐడీ కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ రెండు కేసులకు సం బంధించి అంబటి రాంబాబును అరెస్ట్ చేస్తా రా లేదా అనే దానిపై ఉత్కంఠ కొనసా గుతోంది.

# ఉత్తేజాన్నిచ్చే యోగ నిద్ర

క్కోరోజు సరిపోయేంత నిద్ర పట్టదు. ఆ స్థితి లో రోజంతా తల భారంగా ఉంటుంది. చురు గ్గా ఉండలేరు. ఉత్సాహంగా పని చేయలేరు. కాసేపు నిద్రపోతే ఈ బాధలన్నీ పోతాయ నుకుంటే... ఇంట్లో ఉన్నా నిద్రపోయే అవ కాశం ఉండదు. పిల్లల్ని జాగ్రత్తగా చూసు కోవడం, స్కూల్ నుంచి తీసుకురావడం, పెద ్దవాళ్లను చూసుకోవడం ఇవన్నీ సమయంతో ముడిపడి ఉంటాయి. కాబట్టి నిద్రలేమి సమ స్యను మెలకువలోనే పోగొట్టుకోవాలంటే యోగా నిద్ర చేయాలి. యోగాలో శవాసనం, ప్రాణాయామం తెలిసిందే.ఈ రెండిటినీ కలిపి చేస్తూ నాడీ వ్యవస్థను ఉత్తేజపరచవచ్చు. దీని కోసం ఒక చాపపై పక్కకు తిరగకుండా, కాళ్లు వంచకుండా నిటారుగా పడుకోవాలి. తల పక్కకు తిప్పవద్దు. అర చేతులను పైకి ఉంచాలి. శరీరం పడుకుని ఉండి, మనసుని మెలకువలో ఉండచమే యోగా నిద్ర. మనసులో గుర్తు చేసుకుంటూ ఉండాలి.

# అనకాపల్లి ప్రజలకు రియల్ హీరో

## సోనూసూద్ ఏం రిక్వెస్ట్ చేశాడో తెలుసా

తెలుగుతోపాటు పాన్ ఇండియా స్థాయిలో సూపర్ స్టార్ డమ్ ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు సోనూసూద్. ఈ టాలెంటెడ్ యాక్టర్ విక్రమ్ సహిదేవ్, సంధ్య కాంబోలో వస్తోన్న 'అనకాపల్లి' సినిమాకు సపోర్ట్ చేస్తున్నాడని తెలిసిందే. రీసెంట్‌గా సోనూసూద్ మూవీలోని 'డర్టీ గ్యాంగ్‌స్టర్' సాంగ్ కూడా లాంచ్ చేశాడు. ఆగస్టు 7న సినిమా విడుదల కాబోతుండటంతో మూవీ టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ప్రమోషనల్ ఈవెంట్‌లో సోనూసూద్ మాట్లాడుతూ.. హీరోహీరోయిన్ల తోపాటు తారక్ పొన్నప్ప అద్భుతంగా నటించారని.. అనకాపల్లి సినిమాను ఇక్కడి ప్రజలు సపోర్ట్ చేయాలని కోరాడు. ఈ చిత్రాన్ని థియేటర్లలో చూసి ఘన విజయాన్ని అందించాలని కోరుకుంటున్నానన్నాడు. ఈ చిత్రం రూ. 100 కోట్ల వసూళ్లు రాబట్టేలా చేయడం మీ అందరి బాధ్యత అన్నాడు సోనూసూద్.



ఇక అనకాపల్లి సినిమా కోసం వచ్చిన సోనూసూద్‌కు విక్రమ్ సహిదేవ్ ధన్యవాదాలు తెలియజేశాడు. డైరెక్టర్ త్రినాథ రావుతో నటించడం చాలా ఆనందంగా ఉందని.. ఈ మూవీని అనకాపల్లిలో షూట్ చేయడంతో తాను కూడా అనకాపల్లి కుర్రాడిని అయిపోయానని విక్రమ్ సహిదేవ్ అన్నాడు. తనను నమ్మి అమ్ము అనే పాత్రను ఇచ్చిన దర్శకనిర్మాతలకు హీరోయిన్ సంధ్యా వశిష్ఠ కృతజ్ఞతలు తెలియజేసింది. మా సినిమాలో అందమైన లవ్ స్టోరీతోపాటు ఫ్యామిలీ కూడా ఉంటుందని చెప్పింది. ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో త్రినాథరావు నక్కిన, ఇంద్రజ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. శ్రీనివాస్ వడ్లమాని, కాంద్రేగుల నాయుడు, నందినీ రాయ్, సంగీత ఇతర పాత్రలు పోషిస్తున్నారు.

ఈ మూవీని నక్కిన నరేటివ్స్, భవ్య శ్రీ మూవీ మేకర్స్ బ్యానర్లపై త్రినాథరావు నక్కిన, నాయుడు కాంద్రేగుల సంయుక్తంగా నిర్మిస్తుండగా..

డావ్‌జాండ్ సంగీతాన్ని అందిస్తున్నాడు. ఈ మూవీకి ప్రముఖ దర్శకుడు త్రినాథరావు నక్కిన కథ, స్క్రీన్‌ప్లే అందిస్తుండటంతో కీ రోల్‌లో కూడా నటిస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.

### చివరి క్షణాలను గుర్తుచేసుకుని కన్నీటి పర్యంతమైన

## ప్రదీప్ రావత్ కుమారుడు అంతా నెలన్నరలోనే జరిగిపోయింది

సినీ పరిశ్రమను విషాదంలో ముంచెత్తిన ప్రముఖ నటుడు ప్రదీప్ రావత్ మరణం తర్వాత ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర భావోద్వేగంలో ఉన్నారు. బ్లడ్ క్యాన్సర్‌తో కన్నుమూసిన ప్రదీప్ రావత్ చివరి రోజుల గురించి ఆయన కుమారుడు విక్రమాదిత్య మీడియాతో పంచుకున్న విషయాలు ప్రతి ఒక్కరినీ కలచివేస్తున్నాయి. తండ్రి అనారోగ్యం ఎలా మొదలైంది చివరి క్షణాల్లో ఏం జరిగింది అనే విషయాలను గుర్తు చేసుకుంటూ విక్రమాదిత్య భావోద్వేగానికి లోనయ్యారు. విక్రమాదిత్య తెలిపిన వివరాల ప్రకారం.. మొదట ప్రదీప్ రావత్‌కు కడుపునొప్పి రావడంతో సాధారణ ఇన్ఫెక్షన్‌గా భావించి వైద్యులను సంప్రదించారు. మందులు వాడినప్పటికీ ఆరోగ్యం మెరుగుపడకపోగా మరింత క్షీణించింది. ఆ సమయంలో కుటుంబ సభ్యుల ఆందోళనతో రక్త పరీక్షలు చేయించగా, తెల్ల రక్త కణాల సంఖ్య అసాధారణంగా పెరిగినట్లు వైద్యులు గుర్తించారు. వెంటనే ముంబైలోని కోకిలాబెన్ ఆసుపత్రికి తరలించగా, ఆయనకు బ్లడ్ క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. రెండు నెలల క్రితమే అన్ని హెల్త్ చెకప్‌లు చేయించాం. అప్పటికి అన్నీ సాధారణంగానే ఉన్నాయి. కానీ కేవలం



నెలన్నర వ్యవధిలోనే పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఇంత వేగంగా వ్యాధి తీవ్రరూపం దాల్చుతుందని మేమెప్పుడూ ఊహించలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. తండ్రి చివరి క్షణాలను గుర్తుచేసుకుంటూ ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. మేమంతా ఐసీయూ బయటే నిలబడి ఉన్నాం. డాక్టర్లు నాన్నకు సీపీఆర్ చేస్తున్న దృశ్యం తలుపు సందులోంచి కనిపించింది. ఆ క్షణంలోనే ఆయనను ఇక కాపాడలేమని నాకు అర్థమైంది అంటూ విక్రమాదిత్య భావోద్వేగానికి గురయ్యారు. ఈ క్లిష్ట సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన అభిమానులు, సినీ ప్రముఖులు, శ్రేయోభిలాషులందరికీ ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అంత్యక్రియలకు పెద్ద సంఖ్యలో హాజరై తమ తండ్రికి ఘనంగా నివాళులర్పించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ఏపీ బ్రాండ్ అంబాసిడర్‌గా చిరంజీవి

### వైరల్ వార్తలపై మెగాస్టార్ టీమ్ క్లారిటీ



గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో మెగాస్టార్ చిరంజీవిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారిక బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించనున్నారనే వార్తలు విస్తృతంగా వైరల్ అవుతున్నాయి. రాష్ట్ర పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం, పెట్టుబడులను ఆకర్షించడం కోసం ప్రభుత్వం చిరంజీవిని బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపిక చేయబోతుందంటూ పలు కథనాలు చక్కర్లు కొట్టాయి. అయితే ఈ ప్రచారంపై తాజాగా చిరంజీవి బృందం అధికారికంగా స్పందిస్తూ పూర్తి స్పష్టత ఇచ్చింది. మెగాస్టార్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తున్నారన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని చిరంజీవి టీమ్ స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న సమాచారం పూర్తిగా నిరాధారమని, ఎలాంటి అధికారిక ధ్రువీకరణ లేకుండా వస్తున్న వార్తలను నమ్మవద్దని అభిమానులు, ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఈ విషయాన్ని చిరంజీవి బృందం అధికారికంగా ఎక్స్ (ట్విటర్) వేదికగా ప్రకటించింది. వాస్తవం కాని సమాచారాన్ని మరింతగా షేర్ చేయకుండా జాగ్రత్త వహించాలని సూచించింది. దీంతో గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో జరుగుతున్న ఊహాగానాలకు తెరపడింది. ఇక సినిమాల విషయానికి వస్తే, రీఎంట్రీ తర్వాత మెగాస్టార్ చిరంజీవి వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. యువ హీరోలకు ఏమాత్రం తగ్గకుండా బ్యాక్ టు బ్యాక్ సినిమాలను ప్రకటిస్తూ అభిమానులను అలరిస్తున్నారు. ప్రస్తుతం దర్శకుడు బాబీ తెరకెక్కిస్తున్న 'మెగా 158' చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 22న 'మెగా 158' టైటిల్ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. దీంతో ఆ రోజున మెగాస్టార్ అభిమానులకు ప్రత్యేక ట్రీట్ ఉండనుంది. మరోవైపు దర్శకుడు వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' కూడా చివరి దశ పనుల్లో ఉంది. ఈ చిత్రాన్ని దసరా కానుకగా అక్టోబర్ 16న విడుదల చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. విడుదల తేదీపై అధికారిక ప్రకటన కూడా చిరంజీవి పుట్టినరోజు రోజునే వచ్చే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ రెండు చిత్రాల తర్వాత దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో చిరంజీవి మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రాన్ని హీరో నాని నిర్మించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నప్పటికీ, దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# చీ అని చీదరించుకునే నలుపురంగే మన జెండా

## స్టన్నింగ్‌గా నాని ది ప్యారడైజ్ టీజర్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ నాని కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం ది ప్యారడైజ్ దసరా ఫేం శ్రీకాంత్ ఓదెల డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో మోహన్ బాబు, తనికెళ్లభరణి కీలక పాత్రలు పోషిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన నాని, మోహన్ బాబు పోస్టర్లు, గ్లింప్స్ నెట్టింట హైప్ క్రియేట్ చేస్తున్నాయి. కొత్త అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌కు టీజర్ రూపంలో అదిరిపోయే వార్తను అందించారు మేకర్స్. ది ప్యారడైజ్ టీజర్‌ను లాంచ్ చేశారు. ఇక నుంచి ఈ జాగా మనదే.. అంటూ గూస్‌బంప్స్ తెప్పించే డైలాగ్‌తో షురూ అయింది టీజర్. మే ప్యారే ప్యారడైజ్ వాసియో అంటూ మోహన్ బాబు స్టైలిష్ ఎంట్రీ ఇవ్వగా.. సర్కార్ ఉన్నది ఈ దొరల కోసమా.. జనం కోసమా.. అంటూ



సంభాషణలు సాగుతున్నాయి. చీ అని చీదరించుకునే నలుపురంగే మన జెండా.. కాకే దాని మీద గుర్తు అంటూ..నాని ఓ జాతికి నాయకత్వం వహించే నాయకుడిగా అదిరిపోయే యాక్టింగ్‌తో బాక్సాఫీస్ రికార్డులు బద్దలు కొట్టడం ఖాయమని టీజర్ చెప్పకనే చెబుతోంది. నాని నయా అవతార్, మోహన్ బాబు స్టైలిష్ లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ది ప్యారడైజ్‌లో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి సోనాలి కులకర్ణి కీ రోల్‌లో నటిస్తుండగా.. కిల్ ఫేం రాఘవ్ జుయల్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు.

ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓ వైపు బ్లాక్ బస్టర్ దసరా కాంబో రిపీట్ అవడం, మరోవైపు జెర్సీ, గ్యాంగ్ లీడర్ తర్వాత నాని-అనిరుధ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో ది ప్యారడైజ్‌పై క్యూరియాసిటీ పెరిగిపోతుంది.

## అనకాపల్లిని వినూత్నంగా రిలీజ్

### ప్రేక్షకుల తీర్పు తర్వాతే వైడ్‌గా రిలీజ్





టాలీవుడ్‌లో ఈ వారం పలు చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వస్తుండగా, వాటిలో చిన్న సినిమాగా తెరకెక్కిన 'అనకాపల్లి' ప్రత్యేకంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. సాధారణంగా సినిమాలు ఒకేసారి ప్రపంచవ్యాప్తంగా లేదా తెలుగు రాష్ట్రాల్లో భారీ స్థాయిలో విడుదలవుతుంటాయి. కానీ 'అనకాపల్లి' చిత్ర బృందం మాత్రం అందుకు భిన్నంగా వినూత్న నిర్ణయం తీసుకుంది. ముందుగా ఈ సినిమాను అనకాపల్లి ప్రాంతంలో మాత్రమే విడుదల చేసి, అక్కడి ప్రేక్షకుల అభిప్రాయాన్ని తెలుసుకున్న తర్వాతే ఇతర ప్రాంతాల్లో విడుదల చేయాలని మేకర్స్ నిర్ణయించారు. విక్రమ్ సహిదేవ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహిస్తున్నారు. కమర్షియల్ దర్శకుడు నక్కిన త్రినాథరావు కథను అందించడంతో సినిమాపై సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. తొలి షెడ్యూల్ ప్రకారం ఈ చిత్రాన్ని ఆగస్టు 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని భావించిన చిత్ర బృందం, చివరి నిమిషంలో రిలీజ్ ప్లాన్‌ను పూర్తిగా మార్చేసింది. తాజాగా నిర్మాత లగడపాటి శ్రీధర్ మాట్లాడుతూ.. "ఈ సినిమా అనకాపల్లి ప్రాంతం నేపథ్యంలో రూపొందింది. అందుకే ముందుగా అక్కడి ప్రజలకే చూపించాలని నిర్ణయించుకున్నాం. వారి స్పందనను గౌరవిస్తూ, తర్వాత మిగతా ప్రాంతాల్లో విడుదల చేస్తాం" అని తెలిపారు. ఈ నిర్ణయం చిన్న సినిమాలకు కొత్త తరహా ప్రమోషన్ స్ట్రాటజీగా మారింది. సాధారణంగా పెద్ద సినిమాలకు మాత్రమే ప్రీమియర్ షోలు లేదా ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహిస్తుంటారు. కానీ ఒకే ప్రాంతంలో పూర్తి స్థాయిలో థియేట్రికల్ రిలీజ్ చేయడం అరుదైన విషయంగా మారింది. దీంతో 'అనకాపల్లి' సినిమాపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా అనకాపల్లి ప్రాంత ప్రజలు ఈ చిత్రాన్ని ఎలా స్వీకరిస్తారన్నది ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. ఈ చిత్రంలో విక్రమ్ సహిదేవ్ సరసన సంధ్య వశిష్ట హీరోయిన్‌గా నటిస్తుండగా, తారక్ పొన్నప్ప, ఇంద్రజ, శ్రీనివాస్ వడ్లమాని తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. స్థానికత, భావోద్వేగాలు, సహజమైన పాత్రలతో రూపొందిన ఈ సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుందని చిత్ర యూనిట్ విశ్వాసం వ్యక్తం చేస్తోంది.

అనకాపల్లి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తే, త్వరలోనే ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా విడుదల చేసే అవకాశాలు ఉన్నాయని సమాచారం. మరి ఈ వినూత్న రిలీజ్ స్ట్రాటజీ ఎంతవరకు సక్సెస్ అవుతుందో, 'అనకాపల్లి' ప్రేక్షకుల మనసు గెలుచుకుంటుందో తెలియాలంటే మరికొద్ది గంటలు వేచి చూడాల్సిందే.

## సల్మాన్ ఖాన్‌కు కోర్టు సమన్లు బీయింగ్

### హ్యూమన్ జ్యువెలరీ కేసులో కీలక పరిణామం



బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్, ఆయన సోదరి అల్వీరా ఖాన్‌లకు చండీగఢ్ జిల్లా కోర్టు సమన్లు జారీ చేయడం సినీ, వ్యాపార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. 'బీయింగ్ హ్యూమన్' జ్యువెలరీ బ్రాండ్ పేరుతో కోట్ల రూపాయల మోసం జరిగిందంటూ నమోదైన కేసులో కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో సల్మాన్, అల్వీరాతో పాటు 'స్టైల్ అండ్ కంటెంట్ జ్యువెలరీ ప్రైవేట్ లిమిటెడ్' సంస్థ డైరెక్టర్లకు కూడా నోటీసులు జారీ చేసిన న్యాయస్థానం, అక్టోబర్ 5న విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించింది. చండీగఢ్‌కు చెందిన వ్యాపారవేత్త అరుణ్ గుప్తా దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ వ్యవహారం కోర్టుకు చేరింది. ఫిర్యాదు ప్రకారం, 'బీయింగ్ హ్యూమన్' జ్యువెలరీ షోరూమ్‌ను మణిమజ్రా ప్రాంతంలో ప్రారంభించాలని కంపెనీ ప్రతినిధులు ప్రోత్సహించడంతో తాను సుమారు రూ. 3 కోట్ల పెట్టుబడి పెట్టినట్లు ఆయన తెలిపారు. ఇందులో షోరూమ్ ఇంటీరియర్, డెవలప్‌మెంట్ పనులకే దాదాపు రూ. 1 కోటి ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. అయితే షోరూమ్ ప్రారంభమైన తర్వాత ఒప్పందంలో పేర్కొన్న విధంగా కంపెనీ నుంచి ఎలాంటి వ్యాపార సహకారం అందలేదని, 2020 ఫిబ్రవరి నుంచి నగలు, స్టాక్ సరఫరా పూర్తిగా నిలిచిపోయిందని ఆరోపించారు. దీంతో వ్యాపారం తీవ్రంగా దెబ్బతిని చివరకు షోరూమ్‌ను మూసివేయాల్సిన పరిస్థితి వచ్చిందని కోర్టుకు వివరించారు. సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు 'బీయింగ్ హ్యూమన్' బ్రాండ్‌కు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. దుస్తులు, లైఫ్‌స్టైల్ ఉత్పత్తులతో పాటు జ్యువెలరీ విభాగంలో కూడా ఈ బ్రాండ్ విస్తరించింది. అయితే ఇప్పుడు అదే బ్రాండ్ పేరుతో మోసం జరిగిందన్న ఆరోపణలు రావడం సంచలనంగా మారింది. ఈ వివాదంపై గతంలో స్పందించిన సంబంధిత సంస్థ, 2018లో జరిగిన వ్యాపార ఒప్పందంలో సల్మాన్ ఖాన్‌కు ప్రత్యక్ష ప్రమేయం లేదని స్పష్టం చేసింది. ఇది కేవలం బ్రాండ్ లైసెన్సింగ్ ఒప్పందానికి సంబంధించిన అంశమని తెలిపింది. అయినప్పటికీ, ఫిర్యాదులో పేర్కొన్న అంశాలను పరిగణనలోకి తీసుకున్న కోర్టు సల్మాన్ ఖాన్, అల్వీరా ఖాన్‌లకు సమన్లు జారీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కేసులో తదుపరి విచారణ అక్టోబర్ 5న జరగనుంది. ఆ రోజున సల్మాన్ ఖాన్, అల్వీరా ఖాన్‌తో పాటు సంబంధిత సంస్థ ప్రతినిధులు కోర్టు ఎదుట హాజరుకానున్నారు. విచారణ అనంతరం ఈ వ్యవహారంలో తదుపరి చట్టపరమైన చర్యలపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని న్యాయవర్గాలు భావిస్తున్నాయి.

## ఆ విషయంలో డబ్బు సంపాదించడం

### తప్పు కాదు మల్లికా షెరావత్

కరణ్ జోహర్ హోస్ట్‌గా 'ది ట్రేటర్స్ సీజన్ 2' రియాలిటీ షోలో 20 మంది కంటెస్టెంటులు పాల్గొంటున్నారు. దీనిలో ఒక కంటెస్టెంట్‌గా బాలీవుడ్ సినీ తార మల్లికా షెరావత్‌ను తీసుకున్నారు. ఆ 20 మందిలో మల్లికకే ఎక్కువ పారితోషికం ఇస్తున్నట్లు వచ్చిన వార్తలు సోషల్ మీడియాలో హాట్ హాట్‌గా మారాయి. దీంతో ఈ వార్తలు నిజమేనని ఆమె నవ్వుతూ ఒప్పుకొన్నారు. బిగ్‌బాస్, ఖత్రోంకే ఖిలాడీ వంటి షోలలో ఆఫర్లు వచ్చినా తిరస్కరించాను. ది ట్రేటర్స్ 2 చాలా ఆసక్తిని కలిగించిన మొదటి రియాలిటీ షో అని, అందుకే దీనిలో పాల్గొనడానికి ఒప్పుకొన్నానని ఆమె అన్నారు.

#### క్షమాపణలు ఎందుకు చెప్పాలి

ఈ షోలో పాల్గొంటున్నందుకు మల్లిక ఎంత తీసుకుంటున్నారో చెప్పలేదు. కానీ సుమారు రూ. 7 లక్షల నుంచి రూ. 9 లక్షల వరకు తీసుకుంటున్నట్లు సమాచారం. స్వతంత్రంగా ఉన్నప్పుడు ఎవరికైనా డబ్బు చాలా ముఖ్యం. మనం జీవించడానికి అవసరమైనవి ఫ్రీగా రావు. వాటి కోసం డబ్బులు చెల్లించాలి. అలాంటప్పుడు డబ్బులు సంపాదించినందుకు సారీ ఎందుకు చెప్పాలి అని ఆమె బదులిచ్చారు. తన విలువను తాను తెలుసుకునేందుకు ఎప్పుడూ నమ్ముతాను. అన్యాయంగా అత్యధికంగా డబ్బు ఇచ్చే ఏ పనిని ఒప్పుకోను అని తెలిపారు. తాను స్వయంకృషితో ఎదిగిన మహిళను. కాబట్టి నాకు నచ్చిన పని చేస్తాను. నేను సంపాదించిన డబ్బుతో లగ్జరీ వస్తువులను కొనుక్కోవడం ఇష్టమని పేర్కొన్నారు.




#### ట్రేటర్స్ నచ్చడానికి కారణం

ఇతర రియాలిటీ షోలు నాకు నచ్చలేదు. కానీ ఈ ట్రేటర్స్‌లో సైకాలజికల్, స్ట్రాటజీ డ్రైవెన్ ఫార్మాట్ చాలా నచ్చింది. దీనిలో నటించడానికి మొదటల్లో సంకోచించాను. నా మేనేజర్ చెప్పడంతో ట్రేటర్స్ మొదటి సీజన్ చూశాను. ఈ షోలో ఒక వ్యక్తి ముసుగు వెనుక దాక్కొంటారు. మిగిలిన ఆటగాళ్లు ఆ ముసుగు వెనుక ఉన్న వ్యక్తిని గమనించాలి. దీనిలో గెలవాలని, అందరి దృష్టిలో పడాలనే తపనతో నిజ జీవితంలో చేయని పనులను ఈ షో చేయిస్తుంది. ఈ షో అందరిని ఒక ఆట ఆడిస్తుందనడంలో సందేహం లేదు. అందుకే ఈ షోలో ఆడేందుకు ఒప్పుకొన్నాని అన్నారు.


Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.